


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 79 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ కోనసీమ జిల్లా శుక్రవారం 30 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 79 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST FRI 30 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



## ముగిసిన అజిత్ పవార్ అంత్యక్రియలు..
## హాజరైన అమిత్ షా, నితిన్ గడ్కరీ

- విమాన ప్రమాదంలో దుర్మరణం చెందిన అజిత్ పవార్
- బారామతిలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- పెద్ద ఎత్తున హాజరైన ఎన్సీపీ కార్యకర్తలు
- అజిత్ పవార్ అంత్యక్రియల్లో నారా లోకేశ్..

విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి చెందిన సంగతి తెలిసిందే. బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ఆయన అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ లాంఛనాలతో ఆయన అంత్యక్రియలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండే తదితరులు హాజరయ్యారు. అంత్యక్రియలకు పెద్ద ఎత్తున ఎన్సీపీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

- మిగతా 2లో...





## మేమంతా ఒకే మాటపై ఉన్నాం

- ఖర్గే, రాహుల్ గాంధీతో భేటీ అనంతరం కీలక ప్రకటన చేసిన శశి థరూర్
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీతో శశి థరూర్ భేటీ
- పార్టీ నాయకత్వంతో అసంతృప్తిగా ఉన్నారన్న ఊహాగానాలకు తెర
- కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని స్పష్టీకరణ
- చర్చలు స్నేహపూర్వకంగా, ఫలప్రదంగా జరిగాయని థరూర్ ట్వీట్

- మిగతా 2లో...

## ఏపీలో హోంగార్డు ఆస్తులు రూ.20 కోట్లు...
### ఏసీబీ సోదాల్లో బట్టబయలు!



- విజయనగరం హోంగార్డు శ్రీనివాసరావుపై ఏసీబీ మెరుపుదాడులు
- సుమారు రూ. 20 కోట్ల విలువైన అక్రమాస్తులు గుర్తింపు
- గతంలో ఏసీబీలోనే 15 ఏళ్లు పనిచేసినట్లు వెల్లడి
- అవినీతి అధికారులకు సమాచారం లీక్ చేసి డబ్బు సంపాదించినట్లు ఆరోపణలు

విజయనగరం జిల్లాలో ఓ హోంగార్డు అక్రమాస్తుల వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న నెట్టి శ్రీనివాసరావు అనే హోంగార్డు ఇళ్లు, ఇతర

- మిగతా 2లో...



## ఏపీలో 2 లేన్ల జాతీయ రహదారులను
# 4 లేన్లుగా మార్చండి

- ఏపీలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రోడ్ నెట్‌వర్క్ విస్తరణ, రోడ్ డెన్సిటీ పెంపుపై కీలక చర్చ
- ప్రాజెక్టుల అమలులో ఏపీ బెంచ్‌మార్క్‌గా ఉండాలని దిశానిర్దేశం
- 2-లేన్ల రహదారులను 4-లేన్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో రోడ్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 2 లేన్లుగా ఉన్న జాతీయ రహదారులను 4 లేన్లుగా విస్తరించేందుకు తక్షణమే ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ విస్తరణ, రాష్ట్ర రహదారుల అభివృద్ధి, రోడ్ డెన్సిటీ పెంపుదల వంటి కీలక అంశాలపై చర్చించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్‌హెచ్ ప్రాజెక్టుల పురోగతిని, కొత్తగా చేపట్టాల్సిన రహదారుల నిర్మాణం గురించి అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టుల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఒక బెంచ్‌మార్క్‌గా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పనుల్లో నాణ్యత, వేగం పాటించాలని స్పష్టం చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, జాతీయ రహదారుల సంస్థ ( కు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జగన్‌కు అధికారం
# సూట్ కాలేదు



- 2027లో జగన్ పాదయాత్ర చేస్తుండడంపై షర్మిల స్పందన
- ఈ యాత్ర ప్రజల కోసం కాదు అధికారం కోసమేనన్న ఏపీ కాంగ్రెస్ చీఫ్
- జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని హితవు
- అప్పటివరకు దేవుడు కరుణించడని వ్యాఖ్యలు

- మిగతా 2లో...



## పాకిస్థాన్‌కు వెళ్లొద్దు...
### తమ పౌరులకు అమెరికా అలర్ట్!

- పాకిస్థాన్‌కు వెళ్లాలనుకునే ప్రయాణికులకు అమెరికా ప్రభుత్వం హెచ్చరిక
- ఉగ్రవాదం, కిడ్నాపులు, నేరాల ముప్పు ఎక్కువగా ఉందంటూ లెవెల్ 3 అడ్వైజరీ
- బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులకు వెళ్లొద్దని లెవెల్ 4 హెచ్చరిక జారీ

- మిగతా 2లో...

## జగన్‌కు దమ్ముంటే 11వ తేదీన అసెంబ్లీకి 11మంది సభ్యులతో రావాలి



- తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర
- ఈ అంశంపై చర్చకు అసెంబ్లీకి రావాలని జగన్‌కు సవాల్
- నిబంధనలు సడలించి పాలు లేని నెయ్యిని కొనుగోలు చేశారని ఆరోపణ
- నెయ్యిలో జంతు కొవ్వు అవశేషాలు, రసాయనాలు ఉన్నాయని వెల్లడి

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి వాడే నెయ్యి విషయంలో గత వైసీపీ ప్రభుత్వం భారీ అక్రమాలకు పాల్పడిందని రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

- మిగతా 2లో...



దేశంలోని అత్యంత ప్రమాదకరస్థితిలోని
## మూడు డ్యామ్‌లలో మేడిగడ్డ

- డ్యామ్‌ల భద్రతపై పార్లమెంటులో టీడీపీ ఎంపీల ప్రశ్న
- అత్యంత ప్రమాదకరస్థితిలో మేడిగడ్డ, లోయర్ ఖజురి, బొకారో డ్యామ్‌లు
- వెల్లడించిన కేంద్ర జల్‌శక్తి శాఖ

- మిగతా 2లో...

## మగవారి అందాల గురించి మాట్లాడే జగన్ మాపై విమర్శలు చేయడమా?



- ఆడవేషంలో ఉన్న మగ కళాకారుడితో డాన్స్ చేస్తే జైల్లో పెడతారా అని జగన్‌పై మంత్రి సుభాష్ ఫైర్
- చీకటి గది నుంచి బయటకొచ్చి వాస్తవాలు తెలుసుకోవాలని జగన్‌కు హితవు
- బడుగు వర్గాల నేతలను వాడు, వీడు అనడంపై తీవ్ర అభ్యంతరం
- వచ్చే ఏడాది సంక్రాంతి సంబరాలు మరింత ఘనంగా చేసి చూపిస్తామని సవాల్
- విజయసాయి రెడ్డి సలహా పాటిస్తే జగన్‌కే మంచిదని సూచన

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# సైన్య ఆధునీకరణలో కృష్ణారావుది చెరగని ముద్ర

జనరల్ కృష్ణారావు భారత ప్రసిద్ధ సైనిక అధికారులలో ఒకరు. ఆయ న దూరదృష్టి గలవారు. 1971లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో పాల్గొని అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. బంగ్లాదేశ్ విముక్తి సమయంలో ఆయన చేసిన సేవలు అసమానాలు. 1980 దశక ప్రారం భంలో భారత సైన్యాన్ని ఆధునీక రించడం ప్రారంభించారు. ఒక తరం సైనికులను ప్రేరేపించారు. జనరల్ కె.వి. కృష్ణారావుగా ఖ్యాతి నందిన కొటికల పూడి వెంకట కృష్ణా రావు, జూలై 16 1923న విజయ వాడలో కె.ఎస్. నారాయణ రావు, లక్ష్మీరావు దంపతులకు జన్మిం చారు. ఆయన ఆగష్టు 9, 1942 న ఇండియన్ ఆర్మీలో చేరారు. 1947 లో విభజన వరకు, యువ అధికారి గా ఉన్నపుడే రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్, బెలూచిస్తాన్ లలో ఆయన పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌లలో విధులు నిర్వర్తిం చారు. భారత సైనిక దళాల మాజీ ఛీఫ్ ఆయ్యాక, జమ్మూ కాశ్మీర్, నాగాలాండ్, మణిపూర్, త్రిపుర రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసా రు. ఆయన జమ్మూ కాశ్మీరు గవర్న రుగా మొదటిసారి 1989 జూలై 11 నుండి 1990 జనవరి 19, రెండవ సారి 1993 మార్చి 13 నుండి 1998 మే 2 వరకు పనిచేసి చెరగని ముద్ర వేశారు. 1947 లో విభజన వరకు విస్తృతమైన పంజాబ్ అవాంతరాల సమయంలో, తూర్పు మరియు పశ్చిమ పంజాబ్ లలో పనిచేశారు. 1947 – 48లో జరిగిన భారత్–పాక్ యుద్ధంలో పాల్గొన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపక శిక్షకు లలో కృష్ణారావు ఒకరు. 1949 –51 మధ్య ఆయన డిఫెన్స్ అకాడమీలో పని చేశారు. 1965 – 66లో లడఖ్ లో ఒక దళానికి, 1969 – 70లో జమ్మూ ప్రాంతంలో ఇన్‌ఫాంట్రీ విభాగానికి కమాండర్‌గా వ్యవహ రించారు. 1970 – 72 మధ్య నాగాలాండ్, మణిపూర్‌లలో తిరుగుబాట్ల అణచివేత దళాలకు నేతృత్వం వహించారు. 1971 యుద్ధంలో రావు అందించిన సహకారం, దేశం యొక్క ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండి పోతుంది. ఆ కాలంలో, ఆయన విభాగం 1971లో భారత – పాకిస్తా న్ యుద్ధంలో కూడా పాల్గొంది. సిల్హెట్ ప్రాంతాన్ని స్వాధీనం చేసు కోవడంలో, ఈశాన్య బంగ్లాదేశ్ విముక్తికి కీలక పాత్ర పోషించారు. ఆ యుద్ధంలో కృష్ణారావు చూపిన ధైర్యం, సాహసోపేత నిర్ణయాలు, నాయకత్వ ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం పరమ విశిష్ట సేవా పత కంతో సత్కరించింది. 1975 – 76 మధ్యకాలంలో, దేశ భవిష్యత్ రక్షణ కోసం పునర్వ్య వస్థీకరణ, ఆధునీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. ఆయన 1978–79 మధ్య ఆర్మీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ గా పని చేశారు. తదనం తరం, పదోన్నతి పొందారు. 1979 – 81 మధ్య కాలంలో వెస్ట్రన్ కమాం డ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్– ఇన్ – చీఫ్ గా పని చేశారు. కృష్ణా రావు జూన్ 1, 1981 న ఆర్మీ స్టాఫ్ చీఫ్ గా నియమితులై, జూలై 1983 వరకు సమర్థ వంతంగా పని చేశారు. మార్చి 1982 నుండి జూలై 1983 వరకు సర్వీసులలో అత్యు న్నత నియామకం అయిన చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ కూడా అయ్యారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బర్మా, బెలూచిస్తాన్ లలో పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌ల్లో విధులు నిర్వర్తించారు. ఆయన ఆర్మీ ఛీఫ్ గా 1983 లో పదవీ విరమణ చేసారు. కృష్ణా రావు సేవలను గుర్తించిన కేంద్రం ఆర్మీ చీఫ్‌గా రిటైరైన అనంతరం ఆయనకు గవర్నర్‌గా అవకాశం కల్పించింది. 1984–89 మధ్య నాగాలాండ్, మణిపూర్, త్రిపుర గవర్నర్‌గా ఆయన పని చేశారు. మధ్యలో 1988లో కొంతకాలం పాటు మిజోరం గవర్నర్‌గా అదనపు బాధ్యతలను నిర్వర్తిం చారు. 1989 – 90 మధ్య, తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో ప్రాక్సీ యుద్ధం గరిష్ట స్థాయికి చేరుకున్నప్పుడు, 1993 – 1998 మధ్య జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా తిరిగి పని చేశారు. ఉగ్ర వాదం, తిరుగు బాట్లతో అట్టుడికిన కశ్మీర్‌లో తిరిగి శాంతి నెలకొనేం దుకు కృషి చేశారు. ఆయన జనవరి 30 2016 న న్యూఢిల్లీలో మరణించారు.

# జగన్‌కు అధికారం సూట్ కాలేదు

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "జగన్‌కు అధికారం సూట్ కాలేదు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు ఆయన అసలు నైజం బయటపడిందని, ఆయన తన స్వభావం మార్చుకోవాలని హితవు పలికారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 2027లో జగన్ చేపట్టనున్న పాదయాత్రపై ఆమె తీవ్రంగా స్పందించారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు."ఒక మనిషి నిజమైన నైజం తెలియాలంటే అతడికి అధికారం ఇచ్చి చూడాలని అబ్రహం లింకన్ అన్నారు. మనం జగన్‌కు అధికారం ఇచ్చి చూశాం. అతడి పనితీరు ఎలా ఉందో గమనించాం. జగన్‌కు అధికారం సూట్ కాలేదని అర్థమైంది" అని షర్మిల అన్నారు. జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని, అప్పటివరకు దేవుడు కరుణించడని, ప్రజలు కూడా ఆదరించరని ఆమె వ్యాఖ్యానించారు. 2027 జూలైలో చేపట్టే పాదయాత్ర గురించి ఇప్పుడే ఎందుకు ప్రకటించాలని షర్మిల ప్రశ్నించారు. "ఆ యాత్ర కేవలం అధికారం కోసమే తప్ప ప్రజల కోసం కాదు. మేం ఇప్పుడు ఉపాధి హామీ కూలీల కోసం యాత్ర చేస్తున్నాం. జగన్ ఎవరి కోసం, ఏ ప్రయోజనం కోసం యాత్ర చేస్తున్నారో చెప్పాలి" అని నిలదీశారు.

గత ఐదేళ్ల పాలనలో జగన్ ప్రజలకు చేసిందేమిటని షర్మిల ప్రశ్నించారు. "మద్యపాన నిషేధం హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నకిలీ మద్యంతో ఏరులై పారించి వేల కోట్లు సంపాదించారు. వేల ఏళ్ల నాటి రుషికొండను బోడిగుండు చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజల మధ్యకు ఎప్పుడైనా వచ్చారా? కనీసం సొంత పార్టీ నాయకులకైనా అపాయింట్‌మెంట్ ఇచ్చారా? కేవలం ఎన్నికలకు ముందు 'సిద్ధం' సభల పేరుతో హడావుడి చేశారు" అని తీవ్రంగా విమర్శించారు. వైఎస్సార్ ప్రారంభించిన జలయజ్ఞం ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని, ఇచ్చిన హామీలను ఎందుకు పట్టించుకోలేదని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ మళ్లీ గెలవాలంటే ఆయన తన ప్రవర్తన, నైజం మార్చుకోవడమే ఏకైక మార్గమని షర్మిల స్పష్టం చేశారు.

# జగన్‌కు దమ్ముంటే 11వ తేదీన అసెంబ్లీకి 11మంది సభ్యులతో రావాలి

- మొదటి పేజి తరువాయి

కల్తీ నెయ్యి అంశంపై చర్చించేందుకు దమ్ము, ధైర్యం ఉంటే ఈ నెల 11న జరిగే అసెంబ్లీ సమావేశాలకు 11 మంది సభ్యులతో రావాలని వైసీపీ అధినేత జగన్ కు సవాల్ విసిరారు.

ఇవాళ అమరావతిలో మీడియాతో మాట్లాడిన కొల్లు రవీంద్ర, జగన్ ఐదేళ్ల పాలనలో శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేసే అపవిత్ర కార్యానికి తెరలేపారని తీవ్రంగా విమర్శించారు. కేవలం దోపిడీ కోసమే తనకు అనుకూలమైన డెయిరీలకు లబ్ధి చేకూర్చేందుకు నిబంధనలు సడలించారని ఆరోపించారు. "4 లక్షల లీటర్ల ఆవుపాలు కావాలనే నిబంధనను ఎందుకు ఎత్తివేశారు? పాలే లేని డెయిరీలకు నెయ్యి ఆర్డర్లు ఇచ్చి, హవాలా రూపంలో ముడుపులు అందుకున్నారు" అని దుయ్యబట్టారు.రసాయనాలతో తయారు చేసిన ఈ నెయ్యిలో జంతు కొవ్వు అవశేషాలు కూడా ఉన్నట్లు ప్రాథమికంగా తెలిసిందని మంత్రి తెలిపారు. లడ్డూ కోసం వాడిన నకిలీ పదార్థాల్లో మోనో గ్లిజరైట్, మీటా క్యారటిన్, ఎసిడిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ వంటి రసాయనాలు వెలుగు చూశాయని వివరించారు. మోనో గ్లిజరైట్‌లో జంతు లేదా వెజిటేబుల్ కొవ్వు ఉండే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారని పేర్కొన్నారు. "జగనే ఒక కల్తీ. కల్తీ నాయకులతో గత ఐదేళ్లు కల్తీ ప్రభుత్వాన్ని నడిపారు. దైవంపై నమ్మకం లేకపోవడం వల్లే తిరుమలపై ఇలాంటి అపవిత్ర కుట్రలకు పాల్పడ్డారు. దేవుడితో ఆటలాడిన జగన్ అందుకు తగ్గ ఫలితం అనుభవించి తీరుతారు" అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక వచ్చాక మరిన్ని వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన స్పష్టం చేశారు.

# మగవారి అందాల గురించి మాట్లాడే జగన్ మాపై విమర్శలు చేయడమా?

ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఒక కళాకారుడితో కలిసి తాను డాన్స్ చేస్తే జైల్లో వేస్తానని జగన్ వ్యాఖ్యానించడం దుర్మార్గమని, అసలు ఆయనకు ఆడ, మగ తేడా కూడా తెలియకపోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. మగవారి అందాల గురించి మాట్లాడే జగన్, మంత్రులపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎత్తిపొడిచారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన సుభాష్, జగన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. శాంతి స్వరూప్ అనే కళాకారుడు ఆడవేషం ధరించిన పురుషుడనే కనీస విషయం కూడా జగన్‌కు తెలియకపోవడం విచారకరమన్నారు. ఈ విషయంపై కనీసం వారి పార్టీలోని మాజీ మంత్రి రోజాను అడిగినా తెలిసిపోయేదని చురక అంటించారు. ఇంట్లో సెట్టింగులు వేసుకునే జగన్‌కు తమ జిల్లాలో జరిగే సంక్రాంతి సంబరాల సంస్కృతి ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. పోలీసుల బట్టలిప్పి చూస్తానంటూ జగన్ చేసే విచిత్ర వ్యాఖ్యల అర్థం ఆయనకే తెలియాలని అన్నారు.బడుగు, బలహీన వర్గాల నాయకులను 'వాడు', 'వీడు' అంటూ జగన్ అవమానించడం సరికాదన్నారు. తమ నాయకుడు సంస్కారం నేర్పారు కాబట్టే తాము జగన్‌ను వ్యక్తిగతంగా దూషించడం లేదని స్పష్టం చేశారు. సంక్రాంతికి, గణతంత్ర దినోత్సవానికి కనీసం జెండా ఎగరేయడానికి కూడా బయటకు రాని జగన్, వేడుకలను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే ఏడాది కూడా తమ సంస్కృతిని చాటేలా ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తామని సవాల్ విసిరారు.జగన్ తన కోటలో ఉండే చీకటి గది నుంచి బయటకు వచ్చి, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని మంత్రి సుభాష్ హితవు పలికారు. కోటరీని మార్చుకోమని విజయసాయి రెడ్డి ఇస్తున్న సలహాను పాటిస్తే జగన్‌కే మంచిదని సూచించారు.

# దేశంలోని అత్యంత ప్రమాదకరస్థితిలోని మూడు డ్యామ్‌లలో మేడిగడ్డ

తెలంగాణ రాష్ట్రంలోని మేడిగడ్డ డ్యామ్ అత్యంత ప్రమాదకరస్థితిలో ఉందని కేంద్ర జల్‌శక్తి శాఖ వెల్లడించింది. డ్యామ్‌ల భద్రతపై టీడీపీ ఎంపీలు లక్ష్మీనారాయణ, శబరి పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ క్రమంలో మేడిగడ్డతో పాటు దేశంలోని వివిధ ప్రాజెక్టులపై కీలక సమాధానం ఇచ్చింది. దేశంలో 50 ఏళ్లకు పైబడిన డ్యామ్‌లు 1,681 ఉన్నాయని జల్‌శక్తి శాఖ తెలిపింది. గత సంవత్సరం వర్షాకాలం కంటే ముందు 6,524 డ్యామ్‌లు తనిఖీ చేశామని కేంద్రం వెల్లడించింది. వర్షాకాలం అనంతరం మరో 6,553 డ్యామ్‌లు తనిఖీ చేసినట్లు తెలిపింది. ఈ తనిఖీలలో మూడు డ్యామ్‌లు అత్యంత ప్రమాదకరంగా ఉన్నట్లు వెల్లడైందని పేర్కొంది. వాటిలో తెలంగాణలోని మేడిగడ్డ, ఉత్తరప్రదేశ్‌లోని లోయర్ ఖజురి, ఝార్ఖండ్‌లోని బొకారో డ్యామ్‌లు ఉన్నట్లు వెల్లడించింది. మేడిగడ్డ డ్యామ్‌కు సంబంధించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్లు జల్‌శక్తి శాఖ తెలిపింది.

# ముగిసిన అజిత్ పవార్ అంత్యక్రియలు.. హాజరైన అమిత్ షా, నితిన్ గడ్కరీ

- మొదటి పేజి తరువాయి

నిన్న ఉదయం విమాన ప్రమాదం జరిగింది. రన్ వే పైకి దిగేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో అజిత్ పవార్ తో పాటు మరో నలుగురు దుర్మరణం చెందారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం నిమిత్తం బారామతికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

# మేమంతా ఒకే మాటపై ఉన్నాం

సీనియర్ కాంగ్రెస్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్.. పార్టీ నాయకత్వంతో తనకున్న విభేదాలపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. గురువారం నాడు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో సమావేశమైన అనంతరం, తామంతా ఒకే మాటపై ఉన్నామని స్పష్టం చేశారు. ఈ భేటీతో పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల చర్చకు ముగింపు పలికే ప్రయత్నం చేశారు. పార్లమెంట్ భవనంలోని ఖర్గే ఛాంబర్‌లో దాదాపు రెండు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. ఉదయం 11:15 గంటలకు ప్రారంభమైన ఈ భేటీలో మొదట కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. అయితే, చర్చలు ప్రారంభమైన కొద్దిసేపటికే ఆయన బయటకు వెళ్లిపోవడంతో ఖర్గే, రాహుల్, థరూర్ మధ్య ప్రైవేట్‌గా సంభాషణ కొనసాగింది. మధ్యాహ్నం 1:15 గంటలకు సమావేశం నుంచి బయటకు వచ్చిన థరూర్ ప్రశాంతంగా కనిపించారు. మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, "మా మధ్య సమావేశం జరిగింది. చెప్పాలనుకున్నవన్నీ చెప్పాం. ఇప్పుడు మేమంతా ఒకే మాటపై ఉన్నాం" అని అన్నారు. అనంతరం సోషల్ మీడియాలో స్పందించిన ఆయన, ఈ చర్చలు స్నేహపూర్వకంగా, ఫలప్రదంగా జరిగాయని పేర్కొన్నారు. భారత ప్రజలకు సేవ చేసే క్రమంలో పార్టీ ముందుకు సాగుతున్నప్పుడు నాయకత్వం అంతా ఒకే తాటిపై ఉందని స్పష్టం చేశారు. పార్టీ పనితీరుపై థరూర్ అసంతృప్తితో ఉన్నారంటూ ఇటీవల వెలువడిన వార్తల నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. రాబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటారా అని మీడియా ప్రశ్నించగా, థరూర్ సానుకూలంగా స్పందించారు. తన నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్రంలో పార్టీకి కట్టుబడి ఉన్నానని పునరుద్ఘాటించారు. భేటీ తర్వాత, సోషల్ మీడియా పోస్ట్ ద్వారా థరూర్ రెండుసార్లు ఐక్యత సందేశాన్ని వినిపిం చడంతో.. పార్టీలో నెలకొన్న ఊహాగానాలకు ప్రస్తుతానికి తెరపడినట్లేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# ఏపీలో హోంగార్డు ఆస్తులు రూ.20 కోట్లు...

- మొదటి పేజి తరువాయి

ఆస్తులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం ఉదయం మెరుపుదాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో అతడు ఆదాయానికి మించి సుమారు రూ. 20 కోట్ల విలువైన అక్రమాస్తులు ఉన్నట్లు గుర్తించారు.

శ్రీనివాసరావు గతంలో సుమారు 15 ఏళ్ల పాటు ఏసీబీ విభాగంలోనే హోంగార్డుగా పనిచేయడం గమనార్హం. ఆ సమయంలో ఏసీబీ చేపట్టే దాడుల రహస్య సమాచారాన్ని ముందుగానే తెలుసుకుని, అవినీతి అధికారులకు చేరవేసేవారని, అందుకు ప్రతిఫలంగా భారీ మొత్తంలో ముడుపులు తీసుకున్నారని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంతోనే గతంలో అతడిని ఏసీబీ నుంచి జిల్లా పోలీస్ కార్యాలయానికి బదిలీ చేశారు. అయినప్పటికీ, పాత పరిచయాలతో తన అక్రమ కార్యకలాపాలను కొనసాగించినట్లు తెలుస్తోంది.విజయనగరం, విశాఖపట్నం, గుర్ల మండలంలోని శ్రీనివాసరావు ఇళ్లు, కార్యాలయాలతో పాటు అతడి బంధువులు, స్నేహితుల ఇళ్లపైనా ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో పలు విలాసవంతమైన భవనాలు, భూముల పత్రాలతో పాటు నగదును స్వాధీనం చేసుకున్నారు. వీటి మార్కెట్ విలువ దాదాపు రూ. 20 కోట్లు ఉంటుందని అంచనా వేశారు.ఈ ఘటనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ అవినీతి వ్యవహారంలో ఇంకెవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

# పాకిస్థాన్‌కు వెళ్లొద్దు...

పాకిస్థాన్‌లో నెలకొన్న భద్రతా పరిస్థితుల దృష్ట్యా, ఆ దేశానికి ప్రయాణాలు పెట్టుకోవద్దని అమెరికా తమ పౌరులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఉగ్రవాదం, నేరాలు, అంతర్యుద్ధం, కిడ్నాపుల వంటి ప్రమాదాలు పొంచి ఉన్నందున పాకిస్థాన్ ప్రయాణ ప్రణాళికలను పునఃసమీక్షించుకోవాలని అమెరికా విదేశాంగ శాఖ సూచించింది. ఈ మేరకు గురువారం కొత్త ట్రావెల్ అడ్వైజరీని విడుదల చేసింది. పాకిస్థాన్‌కు 'లెవెల్ 3' కేటగిరీ హెచ్చరిక జారీ చేసినట్లు వెల్లడించింది. లెవెల్ 3 అంటే అధిక ప్రమాదం ఉన్న ప్రాంతమని, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని అర్థం.ప్రధాన రవాణా కేంద్రాలు, మార్కెట్లు, హోటళ్లు, షాపింగ్ మాల్స్, సైనిక స్థావరాలు, విమానాశ్రయాలు, రైళ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రార్థనా స్థలాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రభుత్వ భవనాలే లక్ష్యంగా దాడులు జరగవచ్చని అమెరికా విదేశాంగ శాఖ తన అడ్వైజరీలో వివరించింది. ముఖ్యంగా బలూచిస్థాన్ ప్రావిన్స్, ఖైబర్ పఖ్తుంఖ్వా (కేపీ) ప్రావిన్స్, గతంలో కేంద్ర పాలిత గిరిజన ప్రాంతాలుగా (ఫీూూూ) ఉన్న ప్రదేశాలకు 'లెవెల్ 4' హెచ్చరిక జారీ చేసింది. ఈ ప్రాంతాలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ వెళ్లవద్దని స్పష్టం చేసింది. ఈ ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారులు, సాధారణ పౌరులే లక్ష్యంగా హత్యాయత్నాలు, కిడ్నాపులు సర్వసాధారణమని పేర్కొంది. పాకిస్థాన్ మూలాలున్న అమెరికన్ పౌరులకు కూడా ఈ హెచ్చరిక వర్తిస్తుందని స్పష్టం చేసింది.బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వాలలో ఉగ్రవాదులు తరచూ దాడులకు పాల్పడుతున్నారని, కరాచీ, ఇస్లామాబాద్ వంటి ప్రధాన నగరాల్లోనూ దాడులు జరిగిన సందర్భాలు ఉన్నాయని అడ్వైజరీలో పేర్కొన్నారు. పాకిస్థాన్‌లో అనుమతి లేకుండా నిరసనలు చేయడం చట్టవిరుద్ధమని, నిరసనలకు సమీపంలో ఉన్నా భద్రతా దళాల నిఘాకు

గురయ్యే ప్రమాదం ఉందని అమెరికా హెచ్చరించింది. గతంలో నిరసనల్లో పాల్గొన్న అమెరికన్ పౌరులను నిర్బంధించినట్లు గుర్తు చేసింది. అంతేకాకుండా, పాకిస్థాన్ ప్రభుత్వం, సైన్యం లేదా అధికారులను విమర్శిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా నిర్బంధించే అవకాశం ఉందని తెలిపింది.

ఇదిలా ఉండగా, జనవరి 21 నుంచి 75 దేశాలకు చెందిన వలస వీసాల ప్రాసెసింగ్‌ను ట్రంప్ ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ జాబితాలో పాకిస్థాన్, బంగ్లాదేశ్ కూడా ఉన్నాయి. అమెరికా వీసా ఆంక్షలపై స్పందించిన పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం, ఈ నిలిపివేత తాత్కాలికమేనని ఆశిస్తున్నట్లు, త్వరలోనే సాధారణ ప్రాసెసింగ్ తిరిగి ప్రారంభమవుతుందని భావిస్తున్నట్లు పేర్కొంది.

# జగన్‌కు కౌంటర్ ఇచ్చిన లేడీ గెటప్ శాంతిస్వరూప్...

రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ మహిళతో అశ్లీల నృత్యాలు చేశారంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై జబర్దస్త్ కళాకారుడు, 'లేడీ గెటప్' శాంతి స్వరూప్ తీవ్రంగా స్పందించారు. మంత్రి సుభాష్‌తో డ్యాన్స్ చేసింది తానే అని, తానేమీ మహిళను కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఒక వీడియో విడుదల చేస్తూ, "లేడీకి, లేడీ గెటప్‌కి తేడా తెలియకుండా నువ్వెలా సీఎం అయ్యావు అంటూ మిమ్మల్ని సోషల్ మీడియా కామెంట్స్‌లో అడుగుతున్నారు. జగన్ గారూ, మీరంటే నాకు అభిమానం. మీ నేతలకు నేను తెలుసు కదా! మాట్లాడేటప్పుడు మీకు తెలియకపోతే కనీసం మీ వాళ్లనైనా అడిగి తెలుసుకోండి. అక్కడ మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో డ్యాన్స్ చేసింది నేనే... అమ్మాయి కాదు" అని పేర్కొన్నారు జనవరి 15న సంక్రాంతి సంబరాల్లో భాగంగా హైపర్ ఆది టీమ్‌ను మంత్రి సుభాష్ పిలిచారని, అందులో భాగంగానే తాము ప్రదర్శన ఇచ్చామని వివరించారు. కళాకారుల కోరిక మేరకే మంత్రి వేదికపైకి వచ్చి రెండు స్టెప్పులు వేశారని, ఆయన తన వద్దకు వచ్చి డ్యాన్స్ చేయలేదని, తానే ఆయన వద్దకు వెళ్లి డ్యాన్స్ చేశానని తెలిపారు. అది రికార్డింగ్ డ్యాన్స్ కాదని, వేలమంది ప్రేక్షకుల సమక్షంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమం అని శాంతి స్వరూప్ అన్నారు. "ప్రజలను ఎంటర్‌టైన్ చేయడానికి మంత్రి రెండు స్టెప్పులు వేస్తే, మీరు ఆయన్నీ, మమ్మల్నీ ఇబ్బంది పెడుతున్నారు. మీరు మాట్లాడిన వీడియో చూసి చాలా బాధ కలిగింది. ఒకటికి రెండుసార్లు ఆలోచించి మాట్లాడితే బాగుండేది" అని హితవు పలికారు.ఈ వివాదానికి ముందు, తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో భీమవరం నియోజకవర్గ నేతలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలను ఉద్దేశించి మాట్లాడుతూ, కూటమి పాలనలో "ఆటవిక రాజ్యం" నడుస్తోందని, "అసలు మనం నాగరిక ప్రపంచంలో ఉన్నామా?" అనిపిస్తోందని విమర్శించారు.

# వైభవంగా శ్రీ కేశవ పట్టాభిరామస్వామి దివ్య కళ్యాణ మహోత్సవం



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 29 :** ప్రకృతి పులకించింది. భక్తజనావళి హర్షించింది. గోవింద నామస్మరణతో గగనతలం మారుమోగింది. పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో స్వయంభూ దేవాలయంగా వెలుగొందుతున్న శ్రీ కేశవ పట్టాభిరామ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. శృతి, స్మృతి పురాణోక్తమైన మంత్రఘోషల మధ్య, నయనానందకరమైన అలంకారాల నడుమ, సాక్షాత్తు ఆ పరమాత్ముడు జగన్మంగళ కల్యాణమూర్తిగా దర్శనమిచ్చారు. లోక క్షేమం కాంక్షిస్తూ, వైఖానస ఆగమ విహిత మార్గంలో జరిగిన ఈ కల్యాణ మహోత్సవం భక్తజన హృదయాలను భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సుందరమైన కళ్యాణ వేదికపై స్వామివారు, అమ్మవార్లను కొలువుదీర్చారు. స్వామి, అమ్మవార్ల హస్తాలకు రక్షాబంధనం అనంతరం దివ్య మంత్రోచ్చారణల మధ్య, మంగళవాయిద్యాలు మిన్నంటగా స్వామివారు అమ్మవార్ల గళసీమల్లో మంగళసూత్ర ధారణ గావించారు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య జరిగిన ఈ కల్యాణ క్రతువు కనులపండువగా నిలిచింది. ఈ జగత్కల్యాణాన్ని వీక్షించేందుకు తరలివచ్చిన భక్తజనం ఆనందపరవశంలో తేలియాడారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా ధూప, దీప నైవేద్యాలతో, కర్పూర నీరాజనాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# నారా లోకేష్ కాకినాడ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు పరిశీలించిన -సానా సతీష్ బాబు



**కాకినాడరూరల్, పెన్ పవర్, జనవరి 29:**తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ నెల 30వ తేదీ శుక్రవారం కాకినాడ పర్యటన నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు,పార్టీ శ్రేణులు సమన్వయంతో పర్యటనను విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు.మంత్రి నారా లోకేష్ కాకినాడ పర్యటనలో భాగంగా జరగనున్న కార్యక్రమాలకు సంబంధించి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్‌తో కలిసి ఇతర పార్టీ నాయకులతో గురువారం ఏర్పాట్లను పరిశీలించారు.అచ్చంపేట లోని మెడికవర్ ఆసుపత్రి సమీపంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ టీడీపీ నాయకుల సమావేశానికి చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అలాగే కాకినాడ జేఎన్టీయూ ప్రాంగణం, కాకినాడ రూరల్ మండలం వలసపాకల జంక్షన్‌బీచ్ రోడ్డులో నూతనంగా నిర్మించిన కోరమాండల్ ఆసుపత్రి వద్ద చేపట్టిన ఏర్పాట్లను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా సానా సతీష్ బాబు మాట్లాడుతూ ఈ నెల 30న మంత్రి నారా లోకేష్ జేఎన్టీయూ క్యాంపస్‌లో నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం జేఎన్టీయూ ప్రాంగణంలో నిర్వహించనున్న "హలో లోకేష్" కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేక మవుతారని చెప్పారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి సందర్శిస్తారని వెల్లడించారు. అనంతరం కాకినాడ రూరల్ మండలం వలసపాకల వద్ద నూతనంగా నిర్మించిన కోరమాండల్ ఆసుపత్రిని మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. అక్కడి నుంచి అచ్చంపేటలోని మెడికవర్ ఆసుపత్రి వద్ద నిర్వహించనున్న కాకినాడ రూరల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని చెప్పారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు,కార్యకర్తలకు నారా లోకేష్ దిశానిర్దేశం చేయనున్నట్లు వివరించారు. మంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారని సానా సతీష్ బాబు పేర్కొన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జేఎన్టీయూ వైస్ చాన్సలర్ సి.ఎస్.ఎన్.వి. ప్రసాద్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, టీడీపీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్, గుణ్ణం చంద్రమౌళి, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, కాకినాడ కోరమాండల్ ఇంటర్నేషనల్ మ్యానుఫ్యాక్చరింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (హెడ్) ఎం. జ్ఞానసుదరం, హెడ్ సీఎస్ఆర్ జయగోపాల్ ఛతుర్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ దినేష్, సీనియర్ జీఎం (హెచ్ఆర్) పి. పద్మనాభన్‌తో పాటు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ధ్యేయంగా కూటమి

## రూ.1.65 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం



**అల్లవరం,పెన్ పవర్,జనవరి 29:**రాష్ట్రాభివృద్ధికి గ్రామాల నుంచే అభివృద్ధి కీలకమని ఇందులో భాగంగానే గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అల్లవరం మండలం తుమ్మలపల్లి గ్రామంలో సర్పంచ్ వడ్డి సుభాషిణి ఆధ్వర్యంలో గ్రామంలో రూ.1.65 కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే ఆనందరావు ప్రారంభోత్సవం చేశారు. గ్రామంలో రూ.40 లక్షల నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయంను, రూ.35లక్షల వ్యయంతో ప్రాధమిక పాఠశాల, రూ.35 లక్షలుతో నిర్మించిన ఓహెచ్ఆర్ ట్యాంక్, రూ.55 లక్షలతో సీసీ రోడ్లు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్ సుభాషిణి నేతృత్వంలో గ్రామా భివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఇంకా మిగిలిపోయిన రోడ్లు, వంతెనలు నిర్మాణానికి కృషిచేస్తానన్నారు. తుమ్మలపల్లి గ్రామ సచివాలయ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా అసంపూర్తిగా నిలియిపోయిన భవనానికి మరిన్ని నిధులు సమకూర్చి సకాలంలో పూర్తిచేసేలా చొరవ చూపిన ఎమ్మెల్యే ఆనందరావుకు సర్పంచ్ సుభాషిణి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఆనందరావును సర్పంచ్ సుభాషిణి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలీషారాజు నేతృత్వంలో ఘనంగా సత్కరించారు. ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, ఎంపీటీసీ సభ్యురాలు పులుసుగంటి రాజేశ్వరి, పలు గ్రామాల సర్పంచులతోపాటు పంచాయతీ భవన నిర్మాణానికి సహకరించిన పీఆర్ డీఈ పీఎస్ రాజ్‌కుమార్, కాంట్రాక్టర్ సానా బుజ్జిల లను సన్మానించారు. వీరితోపాటు తుమ్మలపల్లి నుంచి వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్లిన సచివాలయ ఉద్యోగులను సర్పంచ్ ఘనంగా సత్కరించారు. గ్రామస్తులు ఎమ్మెల్యేను గ్రామంలో రెండు రోడ్లు, ఇటికుల గుంట, తుమ్మలపల్లిలో కెనాల్ పై వంతెనలు నిర్మించాలని కోరడతంతో ఎమ్మెల్యే వాటి నిర్మాణంకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అల్లవరం డీసీ అధ్యక్షుడు దాట్ల గోపీరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డి ఎలీషారాజు, నాగాబత్తుల గణపతి రావు, వడ్డి వెంకటేశ్వరరావు, గెడ్డం ఇస్మయిల్, యలమంచిలి రమేష్‌బాబు, బొళ్లం ఆదినారాయణ, చిలకలపూడి వెర్రియ్య, కాట్రు శ్రీనివాసకుమార్, పరమట తులసీదాస్, కార్యదర్శి చిక్కం శ్రీను, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య వ్యవస్థ మెరుగుపరచేందుకు

# 8 నూతన ఈవీ ఆటోలు ప్రారంభం

## జెండా ఊపి ప్రారంభించిన జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు



**కాకినాడ, పెన్ పవర్, జనవరి 29:**గ్రామాల్లో పారిశుద్ధ్య వ్యవస్థను మరింత మెరుగుపరిచే చర్యల్లో భాగంగా ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సంపద సృష్టి కేంద్రాలకు (ఎస్‌డబ్ల్యూపీసీ) తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా సమకూర్చిన 8 నూతన ఈవీ ఆటోలను గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఇన్‌చార్జి జిల్లా పంచాయతీ అధికారి ఎం. బాలామణి తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఆర్వో జె.వెంకటరావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేరుగా సేకరించి చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలకు తరలించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేసిన ఆరు మండలాలకు 8 ఈవీ ఆటోలను కేటాయించినట్లు తెలిపారు.ఈవీ ఆటోలు గ్రామాల్లోని మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్లి చెత్తను సేకరించేలా సౌకర్యవంతంగా ఉంటాయని చెప్పారు. వీటిపై స్థానిక పంచాయతీ కార్యదర్శులు నిత్యం పర్యవేక్షణ చేయనున్నారని వెల్లడించారు. ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని,స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు సవార్డినేటర్లకు టైపిస్టులుగా పదోన్నతి



**కాకినాడ పెన్ పవర్, జనవరి 29:** జిల్లా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తున్న నలుగురు అర్హత కలిగిన ఆఫీస్ సబార్డినేట్‌లకు టైపిస్ట్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులను, అలాగే జిల్లా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తూ అకాల మరణం చెందిన ఉద్యోగుల వారసులైన ముగ్గురు అభ్యర్థులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాల్ రావు ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉద్యోగులకు అభినందనలు తెలియజేస్తూ,అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాము లవుతూ ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేసి జిల్లా ప్రజా పరిషత్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నాన్‌సెలక్షన్ పోస్టుల్లో ఖాళీలను పదోన్నతుల ద్వారా ఎప్పటికప్పుడు భర్తీ చేస్తున్నామని తెలిపారు.202425 సంవత్సరంలో వివిధ క్యాడర్లలో 62 పోస్టులను, అలాగే 202526 సంవత్సరంలో ఇప్పటి వరకు 80 పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు , ఏ.పీ.పీఆర్.ఎం.ఈ.ఏ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.వి.వి రమేష్ గారు, డి విభాగపు పరిపాలనాధికారి వి.హెచ్.ఎస్.ఆర్ సుబ్రహ్మణ్యం మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.
పదోన్నతులు పొందిన ఉద్యోగులు:
ఏం. రాహుల్‌ఆఫీస్ సబార్డినేట్ పి.ఇ.యు డివిజన్, కాకినాడ టైపిస్ట్ ఏం.పి.పి, కూనవరం ఎస్. శివప్రసాద్,ఆఫీస్ సబార్డినేట్ ఏం.పి.పి, కాట్రేనికోన,టైపిస్ట్ ఏం.పి.పి, మలికిపురం కే. గంగ భవాని,టైపిస్ట్ ఏం.పి.పి, కొత్తపేట,ఆఫీస్ సబార్డినేట్ ఆర్‌డబ్ల్యూ, ఎస్.ఎస్.ఎస్.డి, రాజమహేంద్రవరం,ఆఫీస్ సబార్డినేట్ పి.ఇ.యు, ఎస్.డి, కత్తిపూడి టైపిస్ట్ ఏం.పి.పి, కిర్లంపూడికారుణ్య నియామకాలు:ఏ. అనంత హర గోపాల రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ జిల్లా ప్రజా పరిషత్, కాకినాడకేబీ సూర్య సాయి జ్యోతి,జూనియర్ అసిస్టెంట్ చంద్రమాంపల్లి,జూనియర్ అసిస్టెంట్ జిల్లా ప్రజా పరిషత్, కాకినాడ.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ర్యాలి జెడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకంపై ఎంక్వయిరీ



విద్యాశాఖ అధికారుల తనిఖీడ ఎండీఎం సిబ్బందికి సూచనలు





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 29:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజన పథకం నిర్వాహణలో ఏర్పడిన ఇబ్బందులపై విద్యాశాఖ అధికారులు గురువారం ఎంక్వయిరీ నిర్వహించారు. కొత్తపేట ఉప విద్యాశాఖాధికారి కె. వెంకటేశ్వరరావు, రావులపాలెం మండల విద్యాశాఖాధికారి2 బి. శ్రీనివాసరాజు, ఆత్రేయపురం మండల విద్యాశాఖాధికారి2 ఎ. సత్యనారాయణ పాఠశాలను సందర్శించారు.
అధికారులు విద్యార్థులు, గ్రామస్తులు, మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎం) సిబ్బందితో విడివిడిగా సమావేశమై, భోజన పంపిణీలో విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలను తెలుసుకున్నారు. భోజనం ఆలస్యంగా అందడం, నాణ్యత తదితర అంశాలపై వివరాలు సేకరించారు.
ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను తగిన పరిమాణంలో తప్పనిసరిగా అందించాలని, పరిశుభ్రమైన వాతావరణంలో రుచికరమైన భోజనం తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేయాలని ఎండీఎం సిబ్బందికి అధికారులు స్పష్టమైన సూచనలు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. సూరిబాబు గ్రామస్తులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ర్యాలి ఉమా కమండలేశ్వర స్వామి దేవస్థానంలో హుండీల లెక్కింపు

* 2.56 లక్షల ఆదాయం





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 29:**డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమా కమండలేశ్వర స్వామి వారి దేవస్థానంలో హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని గురు వారం నిర్వహించారు. దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల తో ఈ లెక్కింపును చేపట్టారు.

ఈ కార్యక్రమం బి. కిరణ్, కార్యనిర్వాహణాధికారి, గ్రేడ్ 3, గ్రూపు దేవాలయములు (గోపాలపురం) వారి పర్యవేక్షణలో జరిగింది. ఆలయ ఛైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, స్వామి వారి సేవకులు, సేవా సమితి సభ్యులు, భక్తులు సమక్షంలో హుండీలను తెరిచి లెక్కించారు.మూడు నెలల 21 రోజుల వ్యవధికి గాను హుండీల ద్వారా మొత్తం రూ. 2,56,969- ఆదాయం లభించినట్లు ఆలయ అధికారి బి. వెంకట రవణ మూర్తి,తెలిపారు. ఈ సందర్భంగా అర్చకులు, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హుండీల ఆదాయం స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు, నిత్య పూజా కార్యక్రమాలకు వినియోగిస్తామని అధికారులు పేర్కొన్నారు.

## సర్పంచ్ సుధాకర్ ఆదేశాల తో పారిశుద్ధ్య చర్యలు



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి 29:**కాట్రేనికోన గ్రామ పంచాయతీ పరిధిలోని బ్రహ్మన్న చెరువు గ్రామంలో పలువురు చిన్నారులు అనారోగ్యంతో జ్వరం, వాంతులు, విరేచనాలకు గురై కోలుకుంటుండగా ఈ విషయం తెలుసు కున్న సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ పంచాయతీ సిబ్బందిచే వెంటనే శానిటేషన్ చేయించారు.అలాగే కాట్రేనికోన వేట్లపాలెం ప్రధాన రహదారిపై బ్రహ్మన్న చెరువు గ్రామం వద్ద మురుగునీరు కొద్ది రోజులుగా ప్రవహిస్తుండడంతో ఆ నీటిని సెప్టిక్ ట్యాంకర్ ద్వారా తోడించి పారిశు ధ్య చర్యలు చేపట్టారు. అయన చేస్తున్న సేవలను పలువురు గ్రామస్తులు కొనియాడారు.

## గ్రంథాలయ బడ్జెట్ సమావేశం

**కాకినాడ, పెన్ పవర్,జనవరి29:**కాకినాడ వారి ఛాంబర్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ (సాయిబాబా రాజు) అధ్యక్షతన ఈనె 31వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్ సర్వ సభ్య సమావేశం నిర్వహించ బడుతుంది. ఈ సమావేశానికి సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావలసిందిగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. నాగరాజు కోరారు.

సదరు సమావేశంలో 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఖర్చులకు ఆమోదం202627 ఆర్థిక సంవత్సరానికి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థకు ప్రతిపాదిత బడ్జెట్ అంచనాలుఅధ్యక్షుల అనుమతితో ఇతర అంశాలుపై విషయాలపై చర్చించబడుతుందని తెలిపారు.

# మత్తు మందు వికటించి ఆత్రేయపురం వ్యక్తి మృతి





* బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 29:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం గ్రామం బండారు కాలనీలో నివసిస్తున్న యాతం శ్రీనివాస్ (అబ్బిన్42) మత్తు మందు వికటించడంతో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. వెన్ను నొప్పి చికిత్స నిమిత్తం రాజమండ్రి తిలక్ రోడ్డులోని రవి హాస్పిటల్‌లో ఆయన చేరారు. ఆపరేషన్‌కు ముందు మత్తు మందును ఇంజక్షన్ ద్వారా కాకుండా మాస్క్ ద్వారా ఇవ్వడం వల్ల పరిస్థితి వికటించి ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆసుపత్రికి చేరుకుని వివరాలు అడగగా ఇలాంటి కేసులు అరుదుగా జరుగుతాయని వైద్యులు చెప్పినట్లు సమాచారం. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతదేహం స్వగ్రామమైన ఆత్రేయపురానికి చేరుకున్న తర్వాత గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి మృతుని నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఎలాంటి అవసరం వచ్చినా పార్టీ తరఫున, వ్యక్తిగతంగా తన తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చల్లా ప్రభాకర్ రావు, సబ్బితి మోహన్ రావు, తోరాటి గోవిందు తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

## తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం 'మహా పాపం'.. వైసీపీ నేతలది క్షమించరాని నేరం: ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు....



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 29:**తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వుతో తయారు చేసిన సింథటిక్ నెయ్యిని వాడటం కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీయడ మేనని, ఇదో మహా పాపమని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ధ్వజమెత్తారు. అమలాపురంలోని మహిపాల వీధిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మహా పాపం నిజం పేరుతో ఉన్న కరపత్రాలను ఆయన ప్రదర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లడ్డూ ప్రసాద తయారీలో నాణ్యమైన నెయ్యికి బదులుగా పామాయిల్, కెమికల్స్, జంతువుల కొవ్వు కలిపిన ద్రవాన్ని వాడారని సిట్ దర్యాప్తులో తేలిందని ఆయన పేర్కొన్నారు. కరపత్రంలోని వివరాలను ఉటంకిస్తూ.. 2021-2024 మధ్య కాలంలో సుమారు 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యిని సరఫరా చేశారని, అది అసలు నెయ్యే కాదని మండిపడ్డారు. ఆ కల్తీ నెయ్యితోనే 20 కోట్ల లడ్డూలను తయారు చేసి భక్తులకు అందించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవ హారంలో వైసీపీ పెద్దలు రూ. 251 కోట్లను తమ జేబుల్లో వేసుకున్నారని ఎమ్మెల్యే ఆనందరావు తీవ్ర ఆరోపణలు చేశారు. పవిత్రమైన పుణ్యక్షేత్రంలో ఇటువంటి అక్రమాలకు పాల్పడటం ఘోరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, రాజోలు టిడిపి ఇంచార్జి గొల్లపల్లి అమూల్య, డిసి ఎం ఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్ర మౌళి, చెల్లి అశోక్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కంచిపల్లి అబ్బులు, ఆత్మా చైర్మన్ చిక్కం సుధ, సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం చైర్మన్ పేరూరి విజయలక్ష్మి, పెచ్చెట్టి విజయలక్ష్మీ, నల్లా స్వామి, కర్రి దత్తుడు, బోనం సత్తిబాబు, మాడా మాధవి, మహాదశ నాగేశ్వర రావు, గండి హారిక, చింతా శంకర్ మూర్తి, నల్లా చిట్టి, వలవల శివ రావు, తిక్కా సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భీష్మ ఏకాదశి, శ్రీ విష్ణు సహస్రనామ దినోత్సవం



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 29:**భీష్మ ఏకాదశి, శ్రీ విష్ణు సహస్రనామ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో గురువారం రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం ప్రసాద వితరణ చేపట్టారు. పట్టణంలోని స్థానిక గాంధీ సెంటర్ గడియార స్థంభం వద్ద ఈ కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు వరదా సూరిబాబు, కంకటాల రామం మాట్లాడుతూ మానవుని పాపాలు తొలగి పుణ్యగతుల కలిగే విధానాన్ని ఉపదేశించమని అంపశయ్య పై ఉన్న భీష్ముడిని ధర్మరాజు కోరినపుడు భీష్ముడు అందించిన మహోన్నతమైన విషయం విష్ణు సహస్రనామం అని తెలిపారు. విష్ణు సహస్రనామాన్ని పఠించడం వలన సకల శుభాలు కలుగుతాయని అలాగే మానవునికి ఎటువంటి వడి దుడుకులు లేకుండా జీవన విధానం కొనసాగు తుందని పేర్కొన్నారు. మానవులందరూ ప్రతి దినం విష్ణు సహస్రనామాలు పఠించి సకల శు భాలు పొందాలని అకాంక్షించారు. ప్రసాదాన్ని తయారుచేయించిన రామం ను పలువురు అభినందించారు.

వందలాదిమంది ప్రజలు భక్తి శ్రద్దలతో ప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో అమలాపురం సుబ్బాలమ్మ దేవస్థానం చైర్మన్ అప్పన వీరన్న, జంపన సుమన్ వర్మ, కూరపాటి మావుళ్లయ్య, కంకటాలవేంకటేశ్వరరావు, వరదా రాంబాబు, నంబూరి శ్రీనివాస్, కట్టమూరి నరసింహారావు, శ్రీకాకోళపు రాంపండు, నూలు సుబ్బారావు, నంబూరి సూర్య నారాయణమూర్తి, కొమ్మూరి ప్రసాద్, అమలాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘ సభ్యులు , ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుమల వాడపల్లిలో భక్తుల రద్దీ, విరాళం అందించిన భక్తులు

నిత్య కళ్యాణం, అష్టోత్తర పూజల్లో పాల్గొన్న వేలాది భక్తులు





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి29:**కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి కొనసాగుతోంది. శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేతంగా వేంచేసియున్న ఈ పుణ్యక్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు.ఏడు వారాల నోము పూర్తిచేసుకున్న భక్తులు ఆలయ వసంత మండపంలో నిర్వహించిన అష్టోత్తర పూజలు, నిత్య కళ్యాణంలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. గురువారం స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు ఆలయ సన్నిధిలో అమలవుతున్న నిత్య అన్నదాన పథకానికి విరాళాలు అందించి భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.

తణుకు పట్టణానికి చెందిన మాజేటి ఆదినారాయణ కుటుంబ సభ్యులు రూ.25,116 విరాళం అందించగా, హైదరాబాద్ కొండాపూర్‌కు చెందిన ముదునూరి వెంకట సూర్య సుబ్బరాజు లక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి రూ.25,116 విరాళం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భక్తులకు మంత్రాలతో ఆశీర్వచనం చేయగా, ఆలయ సూపరింటెండెంట్ పుల్లపర్తి రాంబాబు, అసిస్టెంట్ అధికారి నందీశ్వరుడు స్వామివారి చిత్రపటాన్ని భక్తులకు అందజేశారు.

## మామిడాడలో వైసీపీ గ్రామసభ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 29:** జగ్గంపేట మండలం మామిడాడలో గురువారం గ్రామ అబ్జర్వర్ భూమాడి గణపతి రావు వైసిపి గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు హాజరైన జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా మాట్లాడుతూ భూమాడి గణపతి రావు ఆధ్వర్యంలో గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేసుకుని ఈయన నేతృత్వంలో కష్టపడి పనిచేసి 2029లో తోట నరసింహాన్ని అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వాలంటీర్స్ విభాగం అధ్యక్షులు శరకణం అచ్చిరాజు, దొడ్డి రామకృష్ణ, ఉలింకల సత్యనారాయణ, దొడ్డి అప్పలరాజు, బొడ్డేటి శ్రీను, బుద్ధ శ్రీను, కర్రి కోటేశ్వరరావు, బొడ్డేటి భుజంగరావు, కర్రీ కృష్ణ, బొంగ శివాజీ, అతికినశెట్టి తమ్మరావు, బుంగ శివాజీ, శరకణం అవినాష్, శరకణం అచ్చిరాజు యూత్ తదితరులు పాల్గొన్నారు.

# అయిదు బార్లకు దరఖాస్తులు స్వీకరణ

★ **జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్ కే డి వి వర ప్రసాద్**

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 29:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా లో మిగిలిన 5 బార్లకు రి-నోటిపికేషన్ ఈనెల 28వ తేదీన జారీ చేయడం జరిగిందని జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్ కే డి వి వర ప్రసాద్ గురు వారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ గెజిట్ నోటిఫికే షన్ 2/2026 లో మొత్తం 5 బార్లకు అమలాపురం పట్టణంలో రెండు బార్లకు ముమ్మిడి వరం లోగల ఒక బార్ కు, రామచంద్రపురం లో రెండు బార్లకు ఇవ్వడమైన దన్నారు. ఈ బార్లకు అప్లికేషన్ వేయు ఔత్సాహికులు ఈనెల 28 నుండి ఫిబ్రవరి 4 తేదీ వరకు . వరకు బార్ దరఖాస్తు అప్లికేషన్స్ ను జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజు కార్యాలయము, 2వ అంతస్తు ముమ్మిడివరం లో స్వీకరిం చబడనన్నారు. ఫిబ్రవరి 5న ఉదయం 8 గంటలకు కలెక్టరు ఆనీసు ప్రాంగ ణములోగల గోదావరి భవత్ లో స్వీకరించిన బార్ అప్లికేషన్ లకు జిల్లా కలెక్టరు వారి ఆద్వర్యంలో డ్రా తీయబ డునని ప్రసాద్ ఆ ప్రకటనలో తెలిపారు.

# బాధితురాలికి ఆర్థిక సహాయం అందించిన వైసిపి నేత రమణారావు



**అల్లవరం,పెన్ పవర్,జనవరి 29:**ఉప్పలగుప్తం. చల్లపల్లి పంచాయతీ చింతల చెరువు రొక్కాల సతీష్ కుమార్ తల్లి శ్రీదేవి కంటి ఆపరేషన్ చేయించుకుని ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్నారు. విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు బుధవారం శ్రీదేవి వైద్యం నిమిత్తం
రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని రమణారావు అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సాయం అందించిన రమణారావు కు సతీష్ కుమార్ అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, వైసిపి నాయకులు వేగిరాజు సాయిరాజు,తోట శ్రీను,గ్రామ పెద్దలు కాట్రు మధు,భీమవరపు నాగేంద్ర,జనిపెల్ల శ్రీనివాస్,కుంచే సింహాద్రి,బీర జాని,బుంగా నూకారావు, నాయకులు పినిపే జయరాజ్,నేరేడుమిల్లి శ్రీనివాసరావు, పందిరి సుబ్బరాజు, నేలపూడి సుగంధ కుమార్,పరమట రాజశేఖర్, దేవరపల్లి నరేష్, గుడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ "బి. గౌతమ్ సింగ్"కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 29:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న "బి. గౌతమ్ సింగ్ "డా. రాజేంద్ర ప్రసాద్ సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, బీహార్ నుంచి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. రాజేంద్ర ప్రసాద్ సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, బీహార్ కి చెందిన హెడ్, డీన్, ప్రొఫెసర్ డా. ఆర్. సురేష్ నేతృత్వంలోని "బి. గౌతమ్ సింగ్ " సమర్పించిన "థీసిస్ శీర్షిక: డిలినియేషన్ అండ్ అసెస్మెంట్ ఆఫ్ వెట్ ల్యాండ్స్ అండ్ క్రాప్ లాస్ ఇన్ నార్త్ బీహార్ యూజింగ్ జియో స్పేషియల్ అప్రోచ్ " అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. "డా."బి. గౌతమ్ సింగ్ " భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ . డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్. ఎం.బి. శ్రీనివాస్. ప్రో. వైస్ ఛాన్సలర్. డా. ఎస్. రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా. రవి తంగజన్, రిజిస్ట్రార్ డా జి.సురేష్, విభాగాధిపతి. డా. బి.కృష్ణ కాంత్ మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది "డా. బి. గౌతమ్ సింగ్ " కి అభినందనలు తెలిపారు.

# ఆర్యవటం లో పొలంబడి కార్యక్రమం



**కాజులూరు, పెన్ పవర్, జనవరి 29:**కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలో జిపిపీ పొలంబడి "మేలైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులు" అంశంపై పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ పాల్గొని రైతులకు పొలంబడి కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.ఈ కార్యక్రమం విత్తనం నుంచి కోత వరకు 14 వారాల పాటు కొనసాగుతుందని, రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గించి మేలైన వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా శిక్షణ ఇచ్చేందుకు ఇది ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు.ఈ వారం రైతులకు మేలైన వ్యవసాయ పద్ధతులపై ఉన్న అవగాహనను తెలుసుకునేందుకు బ్యాలెట్ బాక్స్ టెస్ట్ నిర్వహించారు. ప్రతి వారం గురువారం ఉదయం 8 గంటలకు రైతులందరూ హాజరై ఈ పొలంబడి కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అశోక్‌తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్, ప్రశాంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు కిషోర్, అలాగే ఆర్యవటం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యితో లడ్డూల తయారీపై వైసీపీపై తీవ్ర ఆరోపణలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**కొత్తపేట, పెన్ పవర్, జనవరి29;**తిరుమల లడ్డూల తయారీలో నెయ్యి పేరుతో కల్తీ పదార్థాలు వాడి భక్తుల మనోభావాలు, తిరుమల పవిత్రతను వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆరోపించారు. సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటైన సిట్ నివేదిక వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కొత్తపేట బస్టాండ్ సెంటర్ నుంచి శ్రీ హరిహర దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయాన్ని శుద్ధి చేసి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలపదార్థాలు లేని నెయ్యి కాని నెయ్యితో సుమారు 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని, దాదాపు 250 కోట్ల అవినీతి జరిగిందని సిట్ స్పష్టం చేసిందన్నారు. తప్పు తేలినా వైసీపీ నాయకులు పశ్చాత్తాపం లేకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి శ్రీవారి భక్తులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, వైసీపీ ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకుని ప్రాయశ్చిత్తం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ. వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# భారతీయ జనతా పార్టీలో చేరికలు



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 29 :** భారతీయ జనతా పార్టీ విధానాలకు ఆకర్షితులై, ప్రధాని నరేంద్ర మోదీ పనితీరు, పార్టీ నిబద్ధతలు చూసి కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజక వర్గం గోకవరం మండలం నుండి మండల అధ్యక్షుడు ఇనాకోటి బాపన్నదొర ఆధ్వర్యంలో గురువారం సుమారు 15మంది పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వర రావు హాజరై వారికి స్థానిక సాహితి పబ్లిక్ స్కూల్ వద్ద పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, జగ్గంపేట నియోజక వర్గం ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, జిల్లా కార్యదర్శి కోన సురేష్, నీరుకొండ సత్యనారాయణ, ఉంగరాల ఆది విష్ణు, ముక్క శ్రీను, జగ్గంపేట మండల అధ్యక్షుడు పల్లా రాము తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి: ఎంపీపీ నరసింహమూర్తి.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 29:** రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఏలేశ్వరం మండలం అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) అన్నారు. మండలంలో పెద్దనాపల్లి గ్రామం నుండి చిన్నంపేట వరకు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సుమారు కోటి 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు ఎంపీపీ గొల్లపల్లి గురువారం పనులు జరుగుతున్న ప్రాంతానికి విచ్చేసి పనులు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రోడ్డు పనులు సకాలంలో పూర్తి చేయాలని, పనిలో పారదర్శకత ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణంలో నమిత ప్రమాణాల విషయంలో రాజీ పడేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో సిరిపురం సర్పంచ్ పీతల నూకరాజు,వైస్ ఎంపీపీ సాదే లోవరాజు,దనేకుల భద్రం,సుంకర సత్తిబాబు, మాజీ ఎంపీటీసీ ఓనుం మంగ,బచ్చల శివ,అదృష్ట దీపుడు,జార్జ్, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యాయమైన డిమాండ్ల సాధన కోసమే ఫిబ్రవరి 12 న సార్వత్రిక సమ్మె.



**కిర్లంపూడి,పెన్ పవర్, జనవరి 29:**న్యాయమైన డిమాండ్ల సాధన కోసమే ఫిబ్రవరి 12 న సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నామని కిర్లంపూడి మండలం అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు తెలియజేశారు. ఈ మేరకు తహసీల్దార్, జె చిరంజీవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు కార్మిక కోడ్ లు, నియమాలను రద్దు చేయాలని, అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీలను కార్మికులుగా గుర్తించి ట్రేడ్ యూనియన్ హక్కులు కల్పించాలని,50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఐసిడిఎస్ ను సరైన మౌలిక సదుపాయాలు, మంచి నాణ్యమైన ఆహారం, సరైన ప్రీ -స్కూల్ విద్యతో సంస్థాగతీకరించాలని, ఈసీసీఈ హక్కు కోసం చట్టం చేయాలని, అంగన్వాడి వర్కర్లను గ్రేడ్ 3, హెల్పర్లను గ్రేడ్ 4 ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్వాడీలకు నెలకు 26,000 జీతం 10000 పెన్షన్ ఇవ్వాలని, రిటైర్ అయిన అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చట్టం అమలు చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ జె చిరంజీవి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు,అంగన్వాడీ కార్యకర్తలు.సి హెచ్ రత్నం, ఎం శుభరత్నం, జి రత్నం,షేక్ హసీనా బేగం,బి భవాని, ఎం నాగమణి, బి సత్యవతి, ఏ లోవ కుమారి, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

# సైబర్ భద్రతపై ఐదు రోజుల సమగ్ర వర్క్‌షాప్ ప్రారంభం




**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 29 :**ఆదిత్య విశ్వవిద్యాలయం కంప్యూటర్ అప్లికేషన్ విభాగం ఆధ్వర్యంలో సైబర్ భద్రత పై ఐదు రోజుల సమగ్ర వర్క్‌షాప్ ప్రారంభోత్సవం కార్యక్రమ ఘనంగా జరిగింది. డిప్యూటీ ఛాన్సలర్ .డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్ ప్రో వైస్ ఛాన్సలర్ (అకాడమిక్స్) డా. రమశ్రీ , ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. "సైబర్ భద్రత" అనే అంశంపై నిర్వహించిన ఈవర్క్‌షాప్‌లో ఎం.సి.ఎ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పలు విలువైన సూచనలు, ప్రేరణాత్మక సందేశాలు అందజేశారు. భద్రతపై ప్రత్యేక శిక్షణ తో పాటు ప్రాక్టికల్ అనుభవాన్ని కూడా పొందేలా కార్యక్రమాలు రూపొందించబడ్డాయి. ఇందులో విద్యార్థులు పరిశ్రమ ఆధారిత శిక్షణ తయారీలో నైపుణ్యాలను పొందడమే కాకుండా ప్రాజెక్ట్ ఆధారిత అధ్యయనం కూడా చేస్తారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా పి.కార్తీక్ కుమార్ టెక్నికల్ స్కిల్స్ ట్రైన్, హైదరాబాద్ నుంచి వచ్చి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. పి. కార్తీక్ కుమార్ విద్యార్థులకు సైబర్ భద్రత వంటి ఆధునిక టెక్నాలజీ లో పలు ప్రాక్టికల్ నాలెడ్జ్ ను పరిశ్రమ అనుభవాలు పంపడం ద్వారా వారికి ప్రోత్సాహం కల్పిస్తున్నారు. .ఈ కార్యక్రమం విభాగాధిపతి డా.ఎం. వంశీ కృష్ణ , విభాగం ఉప అధిపతి టి. ఉదయ లక్ష్మీ దిశానిర్దేశంతో విజ్ఞానదాయకంగా జరిగింది.



ప్రారంభించిన గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ

**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 29:** అకిరా నేత్ర వైద్యాలయం రాజమండ్రి వారు గండేపల్లి గ్రామంలో సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ. కార్యక్రమంలో అధిక సంఖ్యలో గండేపల్లి గ్రామ ప్రజలు పరీక్షలు చేయించుకుని ఆపరేషన్ నిమిత్తం అవసరమైన వారిని రాజమండ్రి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో పేదవారికి ఉచితంగా నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరమైన మందులు శస్త్ర చికిత్సలు నిర్వహించిన అకిరా వైద్యాలయం డాక్టర్స్ కు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సీనియర్ ఆప్టోమిస్ట్ బాలకృష్ణ, పిఆర్వో రోషన్, ప్రవీణ్, సాయి, టెక్నీషియన్ సురేష్, ఆళ్ల సత్తిబాబు, ఇనప కోళ్ల సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ టి జోసెఫ్ సేవలు అభినందనీయం.

* ఏఎన్ఎల్ కరస్పాండెంట్ జగన్



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 29:** మండల విద్యాశాఖ అధికారి,టి జోసఫ్ సేవలు అభినందనీయమని ఏఎన్ఎల్ కరస్పాండెంట్ జగన్ అన్నారు. 77వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసిన వివిధ శాఖల ఉద్యోగులు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. వీరిలో కిర్లంపూడి మండలం విద్యాశాఖ అధికారి టి జోసెఫ్ ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక కావడమే కాకుండా, ఈనెల 26 న జిల్లా కేంద్రం కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారంతోపాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఏఎన్ఎల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ జగన్, ఆధ్వర్యంలో ఎంఈఓ టీ.జోసెఫ్ కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారిగా అత్యుత్తమ సేవలు అందించిన ఘనత ఎంఈఓ డి జోసెఫ్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

## లెప్రసీపై అవగాహన అవసరం..

* జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు "స్పర్శ" లెప్రసీ అవగాహనా కార్యక్రమాలు
* డిఆర్ఓ జే వెంకట్రావు




**కాకినాడ, పెన్ పవర్,జనవరి 29:**లెప్రసీ (కుష్ఠు వ్యాధి)పై ప్రతి ఒక్కరికీ అవగాహన తప్పనిసరిగా ఉండాలని జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు జిల్లా వ్యాప్తంగా "స్పర్శ" లెప్రసీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ ఏడాది "వివక్షతను అంతం చేయడం గౌరవాన్ని కాపాడడం" అనే నినాదంతో లెప్రసీ అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.లెప్రసీని తొలిదశలో గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా నివారించ వచ్చని తెలిపారు. లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో వైద్యులను సంప్రదించా లని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా చికిత్స, మందులు అందిస్తామని, సరైన మందులతో ఈ వ్యాధి పూర్తిగా నయమవుతుందని తెలిపారు.లెప్రసీకి సంబంధించి ముఖ్యమైన లక్షణాలుగాచర్మంపై స్పర్శ లేని మచ్చలు, మందంగా మెరిసే జిడ్డుగల చర్మం, చెవులు, వీపు, మెడపై బొడిపెలు, కనుబొమ్మలు లేదా కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, కాళ్లకు చెప్పులు జారిపోవడం, తెలియకుండానే చేతులు, కాళ్లకు బొబ్బలు రావడం, చేతికాలి వేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం కలగడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ 14 రోజుల పాటు ప్రతి గ్రామంలో,పాఠశాలల్లో, మున్సిపాలి టీలలో అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్ని లైన్ డిపార్టుమెంటు అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. చలమయ్య, జడ్పీ సీఈవో లక్ష్మణరావు, పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్ గణపతి, ఇన్‌చార్జి డీఈవో ఎం.బాలామణి, కమర్షియల్ టాక్స్,జీఎస్టీ, డీఆర్డీఏ, మెప్మా శాఖల అధికారులు సహా ఇతర లైన్ డిపార్టుమెంటు అధికారులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో నేడు ప్రపంచ స్థాయి జీవ వైవిధ్య సదస్సు.




**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 29:** నేడు ప్రపంచ స్థాయి జీవ వైవిధ్య సదస్సు ను శుక్రవారం నిర్వహించనున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత ఒక ప్రకటన ద్వారా గురువారం వెల్లడించారు. స్థానిక ఎన్ కన్వెన్షన్ హాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరం వృక్ష , జంతు శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో నిర్వహింపబడు సదస్సు కు ప్రపంచ మేధావులు తరలివస్తున్నారని కావున విద్యార్థినీ విద్యార్థులు తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. పిఎం ఉషా ఆర్థిక సహాయంతో శుక్రవారం ప్రపంచ స్థాయి జీవ వైవిధ్య సదస్సు ఎన్- కన్వెన్షన్ నందు ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి, ఉపకులపతి, ప్రిన్ కాన్సర్న విశ్వవిద్యాలయం, లిమా, పెరు దక్షిణ అమెరికా ముఖ్య అతిది గా పాల్గొంటారని, ఆచార్య వత్సవాయ రాజు(కాకతీయ విశ్వవిద్యాలయ కీలక ఉపన్యాసకుని)గా , ఫిరోజ్ షాహ్ అజబైజాన్ దేశం , ఆచార్య మధు సూదన రెడ్డి( యోగివేమన విశ్వ విద్యాలయం కడప), ఆచార్య వెంకయ్య( ఆంధ్ర విశ్వవిద్యాలయం , విశాఖపట్నం) డా. శంకర రావు ( శాస్త్ర వేత్త , బొటానికల్ సర్వే ఒఫ్ ఇండియా) ఉపన్యాసకులుగా విచ్చేయనున్నారు అన్నారు. వివిద , ప్రాంతాల అధ్యాపకులు, ఆచార్యులు, పరిశోధకులకు , వివిద కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటారు అని తెలిపారు. ఔత్సాహికులు విచ్చేసి సదస్సు విజయవంతం చేయవలసిందిగా ప్రిన్సిపాల్ సునీత విజ్ఞప్తి చేశారు.

# భీష్మ ఏకాదశి సందర్భంగా ఘనంగా ఏకాహం.

**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 29:** భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని చిల్లంగి శ్రీ భూసమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏకాహా హోత్సవము ఘనంగా నిర్వహించారు. చిల్లంగి శ్రీనివాస నగరంలో ఏలా నదీ తీరాన వెలసిన శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో

భీష్మ ఏకాదశి సందర్భంగా కమిటీ వారు ఏకాహా మహోత్సవము నిర్వహించారు,

ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతు శ్రీ భీష్మ ఏకాదశి సందర్భంగా ఉదయం 6 గంటల నుండి ఏకాహా మహోత్సవము ఉదయం 6 గంటలకు కలశస్థాపన, విశేషఅర్చనలు నిర్వహించారు. జరిపించబడినది, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామివారి దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించినారు, భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు.

ఈ భజన కీర్తనలో దుర్గా మహిళా భజన సమాజం,భక్త ఆంజనేయ సమాజం, గుబ్బల దుర్గ మహిళా సమాజం, గౌరీ శంకర మహిళా సమాజం, పేరంటాల అమ్మ మహిళా సమాజం, శ్రీనివాసు మహిళా సమాజం పలు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



## ఆటో ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ అపూర్వ భరత్

గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని ఆదేశాలు



**కాకినాడ రూరల్ , పెన్ పవర్,జనవరి 29:**కాకినాడ రూరల్ మండలం రాయుడు పాలెం జంక్షన్ వద్ద గురువారం ఉదయం కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటో ప్రమాదానికి గురైన నేపథ్యంలో, అచ్చంపేట ఏడీబీ రోడ్డు వద్ద ఉన్న మెడికోవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన నాలుగో తరగతి విద్యార్థిని కె.లక్ష ఐశ్వర్య (9) కుటుంబాన్ని ఇన్‌చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ పరామర్శించారు.కేంద్రీయ విద్యాలయం అధికారులు,పోలీస్ మరియు ఆసుపత్రి సిబ్బందితో ఆయన మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)లో చికిత్స పొందుతున్న నలుగురు విద్యార్థులను జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ వైద్యాధికారులతో కలిసి పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాయుడుపాలెం కరెంట్ స్టేషన్ సమీపంలో ఉదయం కేంద్రీయ విద్యాలయం విద్యార్థులను తీసుకువెళ్తున్న ఆటోను లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు.ఈ ఘటనలో నాలుగో తరగతి చదువుతున్న చిన్నారి కె. లక్ష ఐశ్వర్య మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. స్వల్పంగా గాయపడిన నలుగురు విద్యార్థులను కాకినాడ జీజీహెచ్‌కు తరలించి వైద్య సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. గాయ పడిన విద్యార్థులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు.ఈ పరిశీలనలో కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లి బాబు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్. శ్రీధర్,కేంద్రీయ విద్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





**గండేపల్లి , పెన్ పవర్, జనవరి, 29:** గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవములు భాగంగా కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.గ్రామ పురోహితులు చింతా అరుణ కుమార్ శర్మ, ఆలయ పురోహితులు వైష్ణవు దాసు నాగేశ్వరరావు లు మాట్లాడుతూ మృగశిర నక్షత్ర యుక్త సింహ లగ్న మందు శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణం జరిపారు. గురువారం మద్యాహ్నం నుండి నిత్య హోమం,మండప పూజలు జరుగును.సాయంత్రం స్వామి వారు దేవాలయం నుండి బయలుదేరి మగపెళ్ళి వారైనటువంటి తలారి ధర్మరాజు కుమారుడు తలారి శివ దంపతుల స్వగృహము వద్దకు వేంచేసి,తిరిగి బయలుదేరి ఊరేగింపుగా రథారూఢుడై ఎదుర్కోలు సేవకు దేవాలయము (కళ్యాణవేదిక) వద్దకు చేరుకొన్నారు. పండిత సంవాదము స్వామి అమ్మవారియొక్క దివ్య చరితపై భక్తులు, పండితులు సంవాదము చేసికొని రాత్రి మృగశిరా నక్షత్రయుక్త సింహలగ్నమందు శ్రీ వెంకటేశ్వరస్వామి వారి, అమ్మవారి కళ్యాణ మహోత్సవము జరిపారు .ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశికి ప్రత్యేక పూజలు



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 29:**కోఠీవారి అగ్రహారం వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత విశ్వేశ్వర స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ధూళిపాళ ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో చక్రావధానుల రామకృష్ణ శాస్త్రి, శ్రీ లక్ష్మీ దంపతులచే పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. నేడు ఆల ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు పొందాలని ఆలయ కమటి సభ్యులు తెలిపారు

## భవిత దివ్యాంగుల పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహూకరణ.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 29:** స్థానిక ఎండిఓ ఆఫీస్ దగ్గరలో గల భవిత దివ్యాంగుల పాఠశాలకు మద్దుల రాజేశ్వరి ఆర్థిక సహకారంతో వాటర్ ఫిల్టర్ ను హెల్పింగ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం బహూకరించారు.ఈ సందర్భంగా హెల్పింగ్ యూత్ సభ్యులు మద్దుల స్వరూప్ మాట్లాడుతూ భవిత పాఠశాలకు హెల్పింగ్ యూత్ ఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్ ను అందజేయడం చాలా సంతోషంగా ఉందని,పాఠశాల విద్యార్థులకు అవసరమైన వస్తువులను హెల్పింగ్ యూత్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని అందజేయడం జరుగుతుందన్నారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయురాలు వాణి పద్మజ మాట్లాడుతూ హెల్పింగ్ సభ్యులు పాఠశాలకు విద్యార్థులకు అవసరమైన వస్తువులను గతంలో అందజేయడం జరిగిందని, ఇప్పుడు వాటర్ ఫిల్టర్ అందజేశారని, వాటర్ ఫిల్టర్ వల్ల విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీటిని అందజేయడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సిహెచ్ వాణి పద్మజ,పి.బుజ్జి, హెల్పింగ్ యూత్ సభ్యులు ఎస్కే అలీషా,రామ్ లాల్, బశిడికోటి,పర్వత శివ,బన్నీ,బాలు, కవిత స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ర్యాలి జగన్మోహిని కేశవ స్వామి సన్నిధిలో ఆధ్యాత్మిక కార్యక్రమం



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 29:**కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారి దేవస్థానానికి గురు వారం నైమిశారణ్య శ్రీ వారాహి పీఠాధిపతులు, హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి స్వామీజీ వారు విచ్చేసి శ్రీ జగన్మోహిని కేశవ స్వామిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా స్వామీజీ వారు శ్రీ కృష్ణ కేశవ తత్వం పై భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. వారి ప్రవచనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో, భక్తులు, గ్రామస్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి బి. వెంకట రవణ మూర్తి గ్రామ ప్రముఖులు స్వామీజీ వారికి వివిధ ఫలములు, శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా ముగిసింది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# శ్రీ జనార్ధన స్వామి రథోత్సవం

**రథోత్సవంలో పాల్గొన్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్**

**భారీగా తరలివచ్చిన భక్తజనం**



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 29;**మండల కేంద్రమైన ఆలమూరులో శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి కళ్యాణోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారికి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. భీష్మ ఏకాదశి పర్వదిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలను ఆలయ అర్చకులు అంగర భగవాన్ ఆచార్యులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు ఖండవల్లి సూర్యనారాయణ చార్యులు నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల 25 నిమిషాలకు స్వామివారిని రథంపై ఉంచి రథోత్సవం నిర్వహించారు. రథోత్సవాన్ని కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఎంపిడివో ఏ రాజు, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబులు ప్రారంభించారు. రథంపై ఊరేగిన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. రధాన్ని ముందుకు నడిపించడానికి యువకులతో పాటు ఈసారి మహిళలు ఉత్సాహంగా పాల్గొని స్వామివారి రథోత్సవం సాగింది. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఆలమూరు ఎస్సై జి నరేంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రథోత్సవం జరగటం పట్ల ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు హర్షం వ్యక్తం చేశారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## సాదాసీదాగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం





**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 29 :** పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం సాదాసీదాగా జరిగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తొలుత కౌన్సిలర్ ఆకుల కృష్ణ బాపూజీ మాట్లాడుతూ మున్సిపల్ శతాబ్ది పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. కౌన్సిలర్ అరెళ్ళ వీర రాఘవరావు మాట్లాడుతూ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ వలన కలిగే ప్రయోజనాలను తెలియజేయాలని, అలాగే ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ పనులపై ప్రశ్నించారు. కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ ఎల్ఐసి వద్ద ఉన్న పార్కు విషయంపై ప్రశ్నించారు. కౌన్సిలర్ పప్పుల దుర్గారావు మాట్లాడుతూ గోదావరి మంచినీరు పట్టణానికి ఎప్పుడు తీసుకువస్తారని మున్సిపల్ అధికారులను నిలదీశారు. అనంతరం పలువురు ఆయా వార్డుల్లో నెలకొని ఉన్న సమస్యలపై ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె. శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ యూ. జ్యోతీరాణి, డిఈ రాజారావు, ఆర్ఓ ఎస్. అచ్యుతరాజు, టీపీఓ చింతా ఫణికుమార్ , శానిటరీ ఇనస్పెక్టర్ బి. ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ ఆలమూరు మండలం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 29;** కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన పాలకవర్గ ప్రతినిధులు గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. మండలంలోని కొత్తూరు సెంటర్ ఎస్జెఆర్ కళ్యాణమండపం వద్ద గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు,జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కప్పల సునీల్ కుమార్ పాల్గొని పూర్వపు కమిటీ సభ్యులను, అలాగే నూతనముగా ఎన్నికైన సభ్యులను ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రెస్ క్లబ్ పూర్వపు కమిటీ సభ్యులు నూతనముగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడు గంట మధు,ఉపాధ్యక్షుడు పండి సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రభాత్, కార్యదర్శి చేపల రామారావు, ట్రెజరర్ కోలపర్తి సురేష్ కి పదవీ బాధ్యతలు అప్పగించారు. అనంతర నూతన అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ అందరం సమిష్ఠిగా కలిసి మెలసి పనిచేసి ప్రెస్ క్లబ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. క్లబ్ కి మంచి ఆహ్లాదకరమైన వాతావరణం తీసుకువస్తామన్నారు. ప్యామిలీ క్లబ్ వాతావరణం కల్పించేందుకు పాలకవర్గం అంతా కలిసి ప్రయత్నిద్దామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకల నిర్వహణపై కమిషనర్ రాహుల్ మీనా సమీక్ష



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ జనవరి 29 :**మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాల ఏర్పాట్లను పటిష్టవంతంగా నిర్వహించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతం చేయాలని కమిషనర్ రాహుల్ మీనా అధికారులకు సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు ముందస్తు ఏర్పాట్లపై అన్ని విభాగాల అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదినాన జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు గోదావరి తీరం వెంబడి ఉన్న శైవక్షేత్రాల్లో పుణ్యస్నానాలు ఆచరించేందుకు హాజరవుతారన్నారు. అన్ని ఘాట్ లలో మెరుగైన పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, త్రాగునీరు, షవర్లు, దుస్తులు మార్చుకొను గదులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. చంటి పిల్లలు ఉన్న తల్లుల సౌకర్యార్థం ప్రతిచోటా ఫీడింగ్ గదులు ఏర్పాటు చేయాలన్నారు. రద్దీ అధికంగా ఉండే ఘాట్ ల వద్ద భక్తులు ప్రవేశించే మార్గం, వెలుపలకు వెళ్ళు మార్గాలు వేరువేరుగా ఉండాలని.. ఎక్కడా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. అలాగే భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా పుష్కర ఘాట్, మార్కండేయ స్వామి దేవస్థానం ఘాట్, కోటిలింగాల ఘాట్ కు వచ్చే భక్తులకు ఎటువంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న ప్రదేశాలలో మైక్ సిస్టమ్, బారికేడ్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని విభాగాల అధికారులతో కలిపి మూడు షిఫ్టులలో పనిచేయు విధంగా ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉండాలన్నారు. పుష్కర ఘాట్ కోటిలింగాల ఘాట్ లలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఘాట్ లో అవసరమైన పడవలతో పాటు గజఈతగాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని ప్రదేశాలలోనూ వైద్య శిబిరాలు, అంబులెన్సులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ శైలజవల్లి, సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఎస్ఈ రీటా, మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు, ఎంహెచ్ఓ ఎ.వినూత్న, ఈఈ మదర్షా అలీ, మాధవి, సీఓసీ ఇంఛార్జి రవితేజ పాల్గొన్నారు.

## గిరిజన పురోహితుడు ఈశ్వర్ రెడ్డికి ఘన నివాళి



**గంగవరం/ పెన్ పవర్ ,జనవరి 29:** గంగవరం మండలం మర్రిపాలెం గ్రామానికి చెందిన గిరిజన పురోహితుడు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి సోదరుడు పల్లాల ఈశ్వర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గురువారం మర్రిపాలెం లో ఆయన పెద్దకర్మకు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత,రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి కుంజశీ సత్యనారాయణమ్మ, మాజీ ఎంపీపీ తీగల ప్రభ హాజరై ఆయనకి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈశ్వర్ రెడ్డి తిరుమలలో పురోహిత్యం అభ్యసించి గిరిజన పురోహితుడుగా పేరుగాంచి ఏజెన్సీలో గిరిజన అర్చకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేమని ఆయన అన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, జనవరి 29**:పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి జోకా అమృత అన్నారు.ప్రతిపాడు మండలం పోతులూరు గ్రామంలో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. అపరాలు వేసే రైతులకు పల్లాకు తెగులు నివారణకు పసుపు అట్టలు (ఎల్లోస్టిక్ ట్రాప్స్) పొలాల్లో పెట్టుకోవాలని, కాన్ఫిడర్ కానీ, ఏమిడా క్లోప్రేడ్ స్ప్రే చేసేటప్పుడు వేప నూనె 5ఎంఎల్ చొప్పున లీటరుకు కలిపి పిచికారి చేస్తే సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. రసం పిలిచే పురుగులు యొక్క ఉద్ధృతి కూడా తగ్గుతుందన్నారు.

రైతులందరూ విధిగా రబి పంట నమోదు చేయించుకోవాలన్నారు.ఫిబ్రవరి 20 తారీకు లోపు

పంట నమోదు, ఈ కేవైసీలు కూడా రైతులు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు పొందాలంటే కచ్చితంగా పంట నమోదులో రైతు పేరు నమోదయి ఉండాలన్నారు. దయచేసి రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, రైతులు హాజరయ్యారు.ద

## తొలి ప్రయత్నంలోనే గ్రూప్-2 విజేత

**గుడివాడ యువకుడి ఘనత**



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 29:** కృషి ఉంటే ఆకాశమే హద్దు అని నిరూపించాడు పెద్దాపురం మండలం గుడివాడ గ్రామానికి చెందిన కనపర్తి చక్రధర్. అకుంఠిత దీక్షతో శ్రమించి, మొదటి ప్రయత్నంలోనే గ్రూప్-2 సాధించి డిప్యూటీ తహసీల్దార్ గా ఎంపికయ్యారు. గుడివాడ గ్రామానికి చెందిన రైతు కనపర్తి సుబ్రహ్మణ్యం కుమారుడైన చక్రధర్, తన ప్రాథమిక విద్యను గ్రామీణ ప్రాంతంలోనే పూర్తి చేశారు. 2023లో డిగ్రీ పూర్తి చేసిన వెంటనే ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-2 నోటిఫికేషన్‌ను ఒక సవాలుగా తీసుకున్నారు. ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రణాళికాబద్ధంగా ప్రిపరేషన్ ప్రారంభించారు. చక్రధర్ ప్రస్థానంలో విజయాలు వెన్నంటే నిలిచాయి. గ్రూప్-2 ఫలితాల కంటే ముందే, ఆగస్టు 2025లో నిర్వహించిన కోర్టు ఉద్యోగాల పరీక్షల్లో ఆయన ప్రతిభ కనబరిచారు. దానిలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికై, ప్రస్తుతం పిఠాపురం జిల్లా కోర్టులో విధులు నిర్వహిస్తున్నారు. అయితే, తన లక్ష్యమైన గ్రూప్-2 ఫలితాలు తాజాగా విడుదల కావడంతో, అందులో డీటీ స్థాయి పోస్టును దక్కించుకుని తన కలను సాకారం చేసుకున్నారు. మొదటి ప్రయత్నంలోనే గ్రూప్-2 వంటి అత్యున్నత పరీక్షలో విజయం సాధించిన చక్రధర్‌ను గ్రామస్థులు, తోటి ఉద్యోగులు, బంధుమిత్రులు అభినందించారు.

# స్టార్ ప్లేయర్లకు బిగ్ షాక్.. మూడు ఫార్మాట్లకు ఒకే కెప్టెన్‌ను ప్రకటించిన క్రికెట్ ఆస్ట్రేలియా





**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ఆస్ట్రేలియా మహిళా క్రికెట్ లో ఊహించని నిర్ణయం తీసుకొని ఆశ్చర్యపరిచింది. అనుభవం లేని ఒక యువ ప్లేయర్ కు ఏకంగా మూడు ఫార్మాట్లకు కెప్టెన్ గా ఎంపిక చేసింది. 28 ఏళ్ల బౌలింగ్ ఆల్ రౌండర్ సోఫీ మోలినెక్స్ ఆస్ట్రేలియా మహిళల జట్టుకు కొత్త ఆల్-ఫార్మాట్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుందని ప్రకటించింది. అలిస్సా హీలీ స్థానంలో మోలినెక్స్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించనుంది. భారత మహిళల జట్టుతో జరగనున్న టీ20 సిరీస్ నుంచి మోలినెక్స్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టనుంది. తహ్లియా మెక్‌గ్రాత్, ఆల్ రౌండర్ ఆష్లీ గార్డ్నర్ లాంటి స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ మోలినెక్స్ సారధ్య బాధ్యతలు అప్పగించడం విశేషం.

ఫిబ్రవరి, మార్చి నెలలో భారత మహిళల జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఈ టూర్ లో భాగంగా ఇరు జట్లు మూడు ఫార్మాట్ లు డతాయి. ఫిబ్రవరి 15 నుంచి 21 వరకు టీ20 సిరీస్.. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 1 వరకు వన్డే సిరీస్ జరుగుతుంది. ఇరు జట్ల మధ్య ఏకైక టెస్ట్ మ్యాచ్ మార్చి 6న జరుగుతుంది. ఈ టూర్ లో మోలినెక్స్ కేవలం టీ20 జట్టుకు మాత్రమే కెప్టెన్సీ చేయనుంది. అలిస్సా హీలీ వన్డే, టెస్ట్ జట్టును నడిపిస్తుంది. హీలీ అంతర్జాతీయ క్రికెట్ లో ఇదే చివరి సిరీస్. ఈ సిరీస్ తర్వాత హీలీ నుంచి టెస్ట్, వన్డే, టీ20 పగ్గాలను మోలినెక్స్ చేపడుతుంది.

ఆస్ట్రేలియా మహిళల జట్టుకు కొత్త ఆల్-ఫార్మాట్ కెప్టెన్‌గా ప్రకటించిన తర్వాత సోఫీ మోలినెక్స్ సంతోషం వ్యక్తం చేశారు. “ఆస్ట్రేలియా కెప్టెన్‌గా ఎంపికవడం నిజంగా గౌరవం. నేను చాలా గర్వపడుతున్నాను. ముఖ్యంగా ఈ ఆస్ట్రేలియా మహిళా జట్టుపై జట్టుపై అలిస్సా ఎంతగానో ప్రభావం చూపించింది. మాకు చాలా పటిష్టమైన జట్టు ఉంది. జట్టులో ఎంతోమందికి నాయకత్వ లక్షణాలు ఉన్నాయి. కలిసి పని చేసి జట్టును ముందుకు తీసుకెళ్లడానికి ఎంతగానో ఎదురు చూస్తున్నాను“.మోలినెక్స్ చెప్పుకొచ్చారు.

**ఆస్ట్రేలియా కెప్టెన్సీకి హీలీ గుడ్ బై:**

ఆస్ట్రేలియా తరఫున అత్యుత్తమ మహిళా క్రికెటర్లలో ఒకరైన అలిస్సా హీలీ తన అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. బుధవారం (జనవరి 13) హీలీ తన రిటైర్మెంట్ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. మార్చిలో టీమిండియాతో జరగబోయే వన్డే

సిరీస్ తన కెరీర్ లో చివరిదని ఈ ఆస్ట్రేలియా కెప్టెన్ కెప్టెన్ తెలిపింది. ఈ టూర్ లో భాగంగా పెర్త్‌లో జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ తో పాటు ఒక టెస్ట్ మ్యాచ్ కు హీలీ చివరిసారిగా నాయకత్వం వహిస్తుంది. అయితే టీ20 సిరీస్ కు మాత్రం ఈ ఆసీస్ దిగ్గజం అందుబాటులో ఉండదు. ఎందుకంటే ఆమె 2026 ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ ఆడదు. కాబట్టి టీ20 సిరీస్ ఆడినా పెద్ద ప్రయోజనం ఉండదు.

# ఫుట్ వర్క్ లేకుండా వికెట్లు వదిలేసి నిలబడతావా.. శాంసన్ ఔటైన తీరుపై గవాస్కర్ విమర్శలు

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ పేలవ ఫామ్ కొనసాగుతోంది. న్యూజిలాండ్ తో జరుగుతున్న టీ20 సిరీస్ లో భాగంగా ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్ ల్లో ఘోరంగా విఫలమయ్యాడు. ఈ సిరీస్‌లో తనకు ఇష్టమైన ఓపెనింగ్ ప్లేస్ అప్పగించినప్పటికీ శాంసన్ తాను ఆడిన తొలి 3 మ్యాచ్‌ల్లో 16 రన్స్ మాత్రమే చేసి నిరాశపరిచాడు. తిలక్ వర్మ గాయం కారణంగా ప్రతి మ్యాచ్ లో ఆడే అవకాశం వచ్చినా ఉపయోగిచుకోవడంలో విఫలమయ్యాడు. బుధవారం (జనవరి 28) కివీస్ తో జరిగిన నాలుగో టీ20లో 24 పరుగులు చేయి మరోసారి నిరాశపరిచాడు.

వైజాగ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో శాంసన్ ఆరంభంలో మంచిగా ఆడినప్పటికే తన ఇన్నింగ్స్ ను భారీ స్కోర్ గా మలచడంలో విఫలమయ్యాడు. 24 పరుగుల వద్ద కివీస్ కెప్టెన్ సాంట్నర్ బౌలింగ్ లో క్లీన్ బౌల్డయ్యాడు. శాంసన్ ఔటైన తీరుపై టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్ విమర్శల వర్షం కురిపించాడు. కామెంట్రీ చేస్తూ గవాస్కర్ ఇలా అన్నాడు.. “ శాంసన్ కు అసలు ఫుట్ వర్క్ లేదు. వికెట్లు వదిలేసి అలా నిలబడ్డాడు. రూమ్ తీసుకొని ఆఫ్ సైడ్ ఆది ఉండాల్సింది. లెగ్ స్టంప్ కు దూరంగా జరిగి మూడు స్టంప్స్ వదిలేస్తే ఏ బౌలర్ అయినా బౌల్డ్ చేయకుండా ఎలా ఉంటాడు. శాంసన్ ఔటైన విధానం చిరాకు తెప్పిస్తుంది“. అని శాంసన్ పై గవాస్కర్ ఫైరయ్యాడు.

**50 పరుగులతో టీమిండియా ఓటమి:**

న్యూజిలాండ్ తో జరిగిన నాలుగో టీ20లో టీమిండియా ఓడిపోయింది. బుధవారం (జనవరి 28) విశాఖపట్నం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ లో 50 పరుగుల తేడాతో మన జట్టుకు పరాజయం తప్పలేదు. 216 పరుగుల భారీ ఛేజింగ్ లో టీమిండియా విజయం కోసం దూబే (23 బంతుల్లో 65: 3 ఫోర్లు, 5 సిక్సర్లు) అసాధారణంగా పోరాడినా మిగిలిన వారు విఫలం కావడంతో ఓటమి తప్పలేదు. మరోవైపు న్యూజిలాండ్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అద్భుతంగా రాణించి సిరీస్ లో తొలి విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఇండియా 18.4



ఓవర్లలో 165 పరుగులకు ఆలౌటైంది.

**వరల్డ్ కప్ లో ఓపెనర్ గా శాంసన్ కు చెక్:**

న్యూజిలాండ్ తో సిరీస్ ముందువరకు వరల్డ్ కప్ కు ఓపెనర్లు కన్ఫర్మ్ అయ్యారు. అభిషేక్ శర్మతో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ దిగడం ఖాయమనుకున్నారు. అయితే ప్రస్తుతం కివీస్ తో జరుగుతున్న టీ20 సిరీస్ చూస్తే శాంసన్ వరల్డ్ కప్ లో ఆడే అవకాశాలు కనిపించడం లేదు. శాంసన్ పేలవ ఫామ్ ఇందుకు కారణం. న్యూజిలాండ్ తో ఇప్పటివరకు జరిగిన నాలుగు టీ20 మ్యాచ్ ల్లో శాంసన్ ఘోరంగా విఫలమయ్యాడు. నాలుగు మ్యాచ్ ల్లో కలిపి 40 పరుగులే చేసి పూర్తిగా నిరాశపరిచాడు.మరోవైపు ఇషాన్ కిషాన్ మాత్రం తనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకున్నాడు. తొలి టీ20లో 8 పరుగులే చేసి విఫలమైనా రెండో టీ20 లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 32 బాల్స్‌లోనే 11 ఫోర్లు, 4 సిక్సలతో 76 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. ఆదివారం (జనవరి 25) జరిగిన మూడో టీ20లోనూ 12 బంతుల్లోనే 28 పరుగులు చేయి జట్టుకు మెరుపు ఆరంభం ఇచ్చాడు. కిషాన్ దూకుడు చూస్తుంటే వరల్డ్ కప్ ప్లేయింగ్ 11లో స్థానం దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తిలక్ వర్మ జట్టులోకి వస్తే కిషన్ లేదా శాంసన్ లలో ఒకరు తప్పుకోవాలి. దీని ప్రకారం ఫామ్ లో ఉన్న కిషాన్ ను అభిషేక్ శర్మతో ఓపెనింగ్ కు పంపొచ్చు.

# అభిషేక్, హెడ్, బట్లర్ కాదు.. అతడే వరల్డ్ కప్ టాప్ స్కోరర్: స్టెయిన్ జోస్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ ను భారత్, శ్రీలంకలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నమెంట్ లో భాగంగా తొలి మ్యాచ్ ఫిబ్రవరి 7న పాకిస్తాన్- నెదర్లాండ్ మధ్య జరుగుతుంది. వరల్డ్ కప్ కు 10 రోజుల సమయం మాత్రమే ఉండడంతో ఫ్యాన్స్ ఈ మెగా టోర్నీ కోసం ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. సొంతగడ్డపై జరగనుండడంతో టీమిండియా ఈ టోర్నీలో టైటిల్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. టోర్నీకి ముందు సౌతాఫ్రికా దిగ్గజ క్రికెటర్ డేల్ స్టెయిన్ 2026 టీ20 వరల్డ్ కప్ లో అత్యధిక పరుగులు ఎవరు చేస్తారో అంచనా వేశాడు. 2026 ఎడిషన్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిని అంచనా వేయమని ఒక యూజర్ స్టెయిన్‌ను అడిగినప్పుడు.. తన దేశానికే క్వింటన్ డి కాక్ పేరు చెప్పుకొచ్చాడు. 2025 అక్టోబర్ లో రిటైర్మెంట్ నిర్ణయం వెనక్కి తీసుకొని అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టిన డికాక్ అద్భుతంగా రాణించాడు. గత ఏడాది చివర్లో ఇండియాతో జరిగిన టీ20 సిరీస్ లో దుమ్ములేపాడు. చండీఘర్ వేదికగా జరిగిన రెండో టీ20లో కేవలం 46 బంతుల్లో 90 పరుగులు చేసి తన మార్క్ చూపించాడు. ఇదే సిరీస్ లో చివరి మ్యాచ్ లో 35 బంతుల్లో 65 పరుగులు చేశాడు. ఇదే సూపర్ ఫామ్ ను డికాక్ సౌతాఫ్రికా టీ20 లీగ్ లో చూపించాడు. 12 మ్యాచ్ ల్లో 390 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు.

**తొలిసారి 20 జట్లతో టీ20 వరల్డ్ కప్:**

క్రికెట్ ప్రపంచంలో అత్యంత రసవత్తరంగా, ఫ్యాన్స్ థ్రిల్లింగ్ గా ఫీలయ్యే ఇండియా-పాక్ జట్ల మధ్య మ్యాచ్ ఫిబ్రవరి 15న కొలంబోలో జరగనుంది. ఇండియా, పాకిస్తాన్ , అమెరికా(ఖూూ), నమీబియా, నెదర్లాండ్స్ ఒకే గ్రూపులో ఉన్నాయి. ఈసారి ఈ మెగా టోర్నీలో 20 జట్లు తలపడనున్నాయి. భారత్, శ్రీలంక, స్కాట్లాండ్, అఫ్ఘానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి.

భారత్‌లో జరిగే మ్యాచ్ లు 5 స్టేడియాల్లో జరుగుతాయి. అహ్మదాబాద్, దిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక శ్రీలంక లో 3 వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.

# డార్లింగ్ ని చూసి కింగ్ భయపడుతున్నాడా?



త్రిప్తి డిమ్రీ యొక్క టైమ్‌లెస్ వైట్ మ్యాజిక్



పాన్ ఇండియాలో ఒకేసారి ఇద్దరు అగ్ర హీరోల సినిమాలు రిలీజ్ అయిన సన్నివేశం ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. బాక్సాఫీస్ వద్ద నువ్వా? నేనా? అన్నట్లు తపలడాల్సి ఉంటుంది. ఏ సినిమాకు బ్లాక్ బస్టర్ టాక్ వస్తే ఆ సినిమాదే అప్పర్ హ్యాండ్. యావరేజ్ టాక్ వచ్చినా సినిమా సక్సస్ ఫుల్ చిత్రం ముందు నిలబడటం కష్టం. ఇలాంటి సన్నివేశాన్ని షారుక్ ఖాన్ ఓసారి చూసారు. ఓ ఏడాది షారుక్ ఖాన్ నటించిన -డంకీ-, ప్రభాస్ నటించిన -సలార్- చిత్రాలు ఒకేసారి రిలీజ్ అయ్యాయి. అప్పటికే షారుక్ ఖాన్ -పఠాన్-, -జవాన్- విజయాలతో మంచి ఫాంలో ఉన్నాడు.ఆ రెండు సినిమాలు 2000 కోట్లకు పైగా వసూళ్లను సాధించాయి. దీంతో రెట్టించిన నమ్మకంతో -డంకీ- చిత్రాన్ని 2023 డిసెంబర్ 21 న రిలీజ్ చేసాడు. ఆ మరుసటి రోజేనే ప్రభాస్ నటించిన -సలార్ సీజ్ ఫైర్- రిలీజ్ అయింది. అప్పటికే రెండు సినిమాల మధ్య టఫ్ ఫైట్ తప్పదని నెట్టింట మీడియా కథనాలు వెడెక్కించాయి. కానీ నిరిలీజ్ అనంతరం ప్రభాస్ వేగాన్ని షారుక్ ఖాన్ తట్టుకోలేకపోయాడు. -డంకీ- యావరేజ్ టాక్ రాగా, -సలార్- బ్లాక్ బస్టర్ టాక్ రావడంతో తేలిపోయింది. -డంకీ- 400 కోట్ల వసూళ్లను సాధించగా సలార్ 800 కోట్ల వసూళ్లతో టాప్ లో నిలిచింది.అదే -సలార్- రిలీజ్ లేని సమయంలో -డంకీ- రిలీజ్ అయి ఉంటే మంచి వసూళ్లను సాధించేదని ట్రేడ్ పండితలు అంచనా వేసారు. నార్త్ మార్కెట్ లోనే -డంకీ-పై ఆ రకంగా పంచ్ పడింది. ఈ నేపథ్యంలో తాజాగా 2027లోనూ ప్రభాస్-షారుక్ ఖాన్ తలపడే సన్నివేశం ఎదురైంది. ప్రభాస్ నటిస్తోన్న -స్పిరిట్- మార్చిలో రిలీజ్ డేట్ ను లాక్ చేసుకుంది. సరిగ్గా అదే సమయంలో షారుక్ ఖాన్ నటిస్తోన్న -కింగ్- చిత్రాన్ని కూడా రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ గత అనుభవం దృష్ట్యా కింగ్ చిత్రాన్ని ప్రీ పోన్ చేస్తున్నారు.ప్రభాస్ తో పోటీ పడటం కంటే ఇదే ఏడాది డిసెంబర్ లో క్రిస్మస్ కు రిలీజ్ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారు. హాలీవుడ్ మూవీ -అవెంజర్స్ తో పోటీ పడటానికైనా షారుఖ్ సిద్ధపడ్డారు కానీ, ప్రభాస్ - సందీప్ వంగా మాస్ సునామీకి అడ్డంగా నిలబడకూడదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. మరి క్రిస్మస్ రేసులో షారుఖ్ గెలుస్తాడా? లేదా? అన్నది చూడాలి. అయితే డిసెంబర్ నెల మాత్రం షారుక్ ఖాన్ కి బాగా కలిసొచ్చిన మాసం. సక్సెస్ సెంటిమెంట్ ను రిపీట్ చేస్తాడని అభిమానులు నమ్మకంగా ఉన్నారు. ఇదే సినిమాతో షారుక్ ఖాన్ తనయ సుహాన్ ఖాన్ కూడా లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే.



ప్రియాంక జవాల్కర్ టాలెంట్, ఆకర్షణ

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 4-79, Revenue Colony, Tammireddy Palem, Kottapeta Editor : Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A3664 , e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965